RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
PUBLISHED FROM VISAKHAPATNAM
₹ : 5
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
Call : 9346960601 9866113513.
సంపుటి : 11 సంచిక : 13 2017 ఫిబ్రవరి 16-28 పేజీలు : 8
దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ, సంవత్సరం
CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
www.christavanaadu.weebly.com / www.christavanaadu.com / www.facebook.com / christavanaadu
christavanaadu@gmail.com / mail@christavanaadu.com / info@christavanaadu.com / christavanaadu1@yahoo.co.in

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో




వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :
ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222




తండ్రి (మహాదేవుడు) తన కుమారుని (యేసుక్రీస్తు) లోక రక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి సాక్ష్యమిచ్చుచున్నాము. ఆ 'కాలమున' యెహోవా యెరుషలేము నివాసులకు 'సంరక్షకుడు'గా నుండును ★

లోకంలోనున్న జనులు తమ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు..... ఎక్కడో ఓ చోట.... ఎవరో ఒకరి ద్వారా... ఏదో ఓ విధంగా రక్షింపబడుటచూస్తుంటాం లేక వింటుంటాం.మన గూర్చి మనమాలోచించినా ఈ విషయం మన జీవితంలో కూడా జరిగినట్లే కన్పడుతుంది. ప్రతి వారూ ఎవరో ఒకరి ద్వారా ఎదో ఓ విషయంలో రక్షింపబడుట, తద్వారా ఆనాటికి ఆనందింపబడుటా మనకు తెలిసిందే! ఆయా రక్షణలు కొందరికి ఆనాటి వరకే పరిమితమైతే మరికొందరికి జీవితాంతం వరకు నిలిచే ఉంటాయి. అక్కడితో ఆయా రక్షణలు ముగుస్తాయి.



ఆచరణ లేని ప్రసంగం చిల్లుల గొడుగువంటిది

- నరసింహాచార్యులు, భవిష్యవాణి, హైద్రాబాద్



క్రీస్తు, రకాన్ని కార్చి సంఘాన్ని స్థాపించారా? లేక డినామినేషన్లనా? క్రీస్తు, సంఘాన్నే స్థాపించారు.

– బ్రదర్ కె.రత్నకుమార్, గుంటూరు



మగతనమంటే భార్యను తల్లిని చేయడం కాదు. భార్యను తల్లిలా చూసుకోవడం

- శ్రీకాంత్, 'లక్కి' చిత్రంలో



వాక్యానికి ఎవరు పైస్థానము ఇస్తారో సమస్యలు వారి కాళ్ల దగ్గర ఉంటాయి.

-రెవ.జ్యోతిరాజు, ఏలూరు



ఏ భార్య అయితే భర్తకు లోబడదో, ఏ భర్త అయితే భార్యను ప్రేమించడో ఆ కొంప కొల్లేరవుతుంది. భర్తకు లోబడక ఎదిరించే భార్య తన పిల్లలచే ఎదిరింపబడుతుంది. అందుకు కారణం - తాను భర్తను ఎదిరించుటే. దాన్ని ఆమే తన పిల్లలకు నేర్పిందని గ్రహించుకోవాలని ఓ టీవి చానల్లో మాట్లాడుతూ భార్య భర్తల మధ్య ఉండాల్సిన బంధాన్ని వివరించారు బ్రదర్ సతీష్ కుమార్.



❊ నాకు తెలిసింది కొంచెం, నాకు తెలియనది అనంతం అనుకునే వారే ఏదైనా నేర్చుకోగలరు.

❊ తెలియని విషయములో తెలుసని దూరకు, తెలిసిన దానిని తెలియదు అని తప్పించుకోకు.

ప్రొఫెసర్.శామ్ కుమార్, గాజువాక, విశాఖ.



దేవుడు నీకు తోడుంటే నీవు అందరికీ ఇష్టుడవుగా ఉంటావు.. ఒక్క సైతాను, వాడి బిడ్డలకు తప్ప.

- బిషప్ జాన్ పి. లాజరస్, రాజమండ్రి

లోకోక్తి : వైఫల్యం ఎదురవగానే నిరాశ చెందకూడదు. అది కొత్త ప్రేరణకు పునాది కావాలి.

### తమదంటూ సొంత సంపాదన లేకుండా కేవలం ఇతరుల సొమ్ముల పైనే ఆధారపడి...

## అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి అడుక్కొనేవారు 'వీరముష్టోళ్లు'!

■ అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి విదేశీ, స్వదేశీ దాతల్ని అడుక్కొనేవారు, అలా అడుక్కుని ఆ సొమ్ములతో పబ్బం గడుపుకునేవారు క్రైస్తవులు కారు.. కాలేరు.

సొంతంగా ఆదాయం లేనోళ్లు 'అనాథ ఆశ్రమాలను' నడుపుట ఎందుకు? కేవలం వారు బ్రతికేందుకేనా?!

ఎల్లవేళలా ఇతరుల్ని 'అడుక్కొని' అనాథలంటూ పిల్లల్ని చేరదీసి పెంచమని బైబిల్లో దేవుడు వ్రాయించారా? దేవుడు అలా చెప్పలేదు. అలా చేసేవారు బైబిల్లోగల దేవుని ఉద్దేశం అర్థంగాని వారే. ఆశ్రమాల పేరట మోసాలు చేస్తూ.. వారు, వారి కుటుంబీకులు విలాసంగా బ్రతికేస్తుంటారు.

అనాథలంటూ చూపించే పిల్లల ఫోటోల్లో వారి పిల్లల ఫోటోలు ఉండవేం? వారికెట్టి ఆదాయం లేనప్పుడు.. పిల్లల పేరట దండుకొనే సొమ్ములు తింటున్నప్పుడు వారి ఫోటోలు, వారి పిల్లల ఫోటోలు వేసుకోవాలా వద్దా?! ఆలోచించాలి! అనాథలంటూ చిన్నపిల్లల ఫోటోలు చూపి దండుకుంటూ తాము బ్రదుకుట ధౌర్భాగ్యంగాదా?! అలా బ్రతుకుటను బైబిలు ఒప్పదు. అటువంటి వారి విషయంలో జరజాగ్రత్త సుమా! అటువంటి వారిని, వారి క్రియల్ని చూచి అసహ్యించుకుంటూ వారిని చట్టానికి పట్టి అప్పగించండంటున్నారు వాక్యంలో పట్టున్నవారు. దీనిపై మరింత వివరణ అవసరమంటే 'క్రైస్తవనాడు'కు వ్రాయండి.

విజయనగరం

## ఉమెన్స్ రిట్రీట్



విజయనగరం సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ నందు మార్చినెల 8వ, తేదీన ఉమెన్స్ రిట్రీట్ జరగనుంది. ఎబిడబ్ల్యాయు కన్వీనర్ శ్రీమతి ఆశాజాన్ కన్వీనర్గా ఉన్నారు. ఉదయం 9గం॥ల నుంచి జరిగే ఈ 'స్త్రీల రిట్రీట్' కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తికలవారందరికీ నిర్వాహకులు ఆహ్వానం పలుకుతున్నారు.

## హైందవ గ్రంథాల్లోగల శ్లోకాలను వల్లెవేస్తూ క్రీస్తును బోధించే వారందర్నీ చట్టప్రకారం శిక్షించాలి...!


హైందవ గ్రంథాల్లోగల కొన్ని శ్లోకాలు బైబిలుకు అనుకూలంగా ఉన్నాయని భ్రమిస్తూ వల్లె వేస్తున్న ప్రబుద్ధులెందరో నేడు క్రైస్తవ్యంలో తయారయ్యారు. ఆ యా గ్రంథాల్లో ఓ శ్లోకం క్రీస్తును బయల్పరుస్తుంది కాబట్టి క్రీస్తును నమ్మాలట! అదే విషయాన్ని గురించి ఆ యా గ్రంథాలనుబట్టి బోధిస్తున్న హైందవ పండితులను అడిగితే ఆ శ్లోకాలకు వారు వేరే అర్థాన్ని చెబుతున్నారట! ఓ శ్లోకం బైబిలుకి సారూప్యంగా ఉందని క్రీస్తును గురించి చెబుతున్నవారెవరైనా ఆ యా గ్రంథాల్లో వ్రాయబడిన మిగతా వేలాది శ్లోకాలు ఎవర్ని గురించి బయల్పరుస్తున్నట్లో చెప్పరు.. చెప్పలేరు! అలా చెప్పబడిన ఆ యా దేవతలు దేవుళ్లనబడిన వారిని నమ్మాల్సిన అవసరం లేదా? దీనికి సమాధానం అట్టివారి దగ్గరుండదు. అసలు శ్లోకాలు చదివి గ్రహించేంత జ్ఞానం వీరికుందాయన్నది ఆ యా గ్రంథ పండితుల, బైబిలు పండితుల ప్రశ్న! అట్టివారిని అరికట్టేందుకు రకరకాల శ్లోకాలు వారిచే చదివించాలి. వాటి అర్థం చెప్పమనాలి. సంస్కృతంలోనున్న శ్లోకాలు అర్థంగావాలంటే సంస్కృత భాష వారికొచ్చుండాలి. ఆ యా గ్రంథాల్లో వారికి పట్టుండాలి. అవేవీ మచ్చుకు కూడా కానరాని వారా ఏదో ఓ శ్లోకాన్ని ఎత్తి చూపి, అందు యేసు ఉన్నాడంటున్నారు? అని ప్రశ్నించేవారెందరో!

తెలుగు భాషే సరిగా రాని వారు శ్లోకాన్ని కంఠస్తం చేసి అప్పజెప్పుతూ తామో పండితులమన్న భ్రమ కల్పిస్తున్నారు. అమాయక క్రైస్తవుల్ని మోసగిస్తున్నారు. వారికి కంఠస్తమైనవి తప్ప మరింకేశ్లోకాలకు వారు అర్థం చెప్పలేరు. అందుక్కారణం వారికి సంస్కృత భాష రాదు కాబట్టి. విశ్వాసులు అవన్నీ పరీక్షించకపోవడం వల్లే ఆ యా దుర్భోధకుల మాయలో పడిపోతున్నారు. ఇంకొందరైతే తాము హైందవ గ్రంథాలపై పరిశోధన చేసామని, దానికి సర్టిఫికేట్లు కూడా ఆ యా హైందవ సంస్థల వారిచ్చారని ఊదరగొట్టుకుంటున్నారనీ వింటున్నాం. వారి మాటలెంత నిజాలో పరీక్షించాలి. అవి అబద్ధాలైతే అట్టి వారందర్నీ జైల్లోపెట్టాలి. మత బేధాలకు అట్టివారే అనేకచోట్ల కారణమౌతున్నారన్న విషయాన్ని వింటున్నాం.

ఇతరుల గ్రంథాలపై కువిమర్శలు చేసే ప్రతివారు చట్టాన్ని గౌరవించని వారే! అలాంటివారి దుష్ప్రవర్తనే నేడనేక విశ్వాసుల్లో గలిబిలికి కారణమౌతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనున్న ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఇలాంటి దుర్బోధకులు క్రైస్తవంలో తప్ప మరే భాషా బోధకుల్లోను లేరని వింటున్నాం. అదీ తెలుగు వారిలోనే ఇట్టి దుర్బోధకులుండుట కడుదౌర్భాగ్యం. వారినెంత వేగంగా గుర్తించి శిక్షిస్తే ప్రజలకు అంత మేలంటున్నారు బైబిల్లోపట్టున్నవారు. ఈ విషయమై ప్రభుత్వాలు ఏం చేయనున్నాయో, అధికారుల స్పందనేంటో వేచి చూడాల్సిందే.

**(ఈ వివరణ గతంలో ఇవ్వబడిందే. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను బట్టి దాన్ని మరోసారి ఇస్తున్నాం - ఎడిటర్.)**

## అందరి దేవుళ్లు ఒక్కటే?!




"ఈ మధ్యకాలంలో అందరి దేవుళ్లు ఒక్కటే అనే కాన్సెప్ట్ వచ్చింది. అది తప్పు. మంగళ సూత్రము ఇతర బంగారు ఆభరణాలు ఒక్కటేనా? ఒకలాగే చూడగలమా? అలాగే దేవుళ్ల విషయంలో కూడాను" అని ఓ టివి కార్యక్రమంలో అనేక ప్రశ్నలకు జవాబులిస్తున్న సందర్భంలో.. డా.టి.కె.వి.రాఘవన్ ఇలా ప్రశ్నించారు!

ఇది చాలా మంచి ప్రశ్న! అందరి దేవుళ్లు ఒక్కటే కానప్పుడు దేవుడెవరు? అన్న మరో ప్రశ్న ఉత్పన్నంగాక మానదు. దేవుడొక్కడే అన్నది మాత్రం ఎక్కువగా వింటుంటాం. ఆ దేవుడెవరో అన్నది మాత్రం సుస్పష్టంగా తెలిపేందుకు ఎందరు సాహసిస్తున్నారన్నది మరో ప్రశ్న! అటువంటి పెద్దలు ఈ విషయంపై ఓ వివరణ ఇస్తే మంచిదన్నది ఆయన చెప్పిందాన్ని విన్న అనేక క్రైస్తవుల కోరిక.

(మొదటి పేజీ తరువాయి)

లోకంలో ఎవరికి ఎటువంటి రక్షణ దక్కినా అవి వారి ఈలోక జీవితాంతం వరకే. అది సహజంగానే మనం గ్రహించగలం. 'మరణానికి ముందున్న జీవితంలో ఇవ్వబడిన రక్షణ మరణాంతరం కూడా నిలిచి ఉండి రక్షిస్తుందన్న భరోసా కేవలం బైబిల్లో మాత్రమే చూడగలం'.ఈ విషయంలో క్రైస్తవ పండితులు చెప్తున్న మాటలు ఎంతైనా ఆలోచించదగినవేననుట నిర్వివాదాంశం. ప్రభువైన యేసుక్రీస్తు మనుష్యులను తమ పాపాలనుండి విముక్తుల్ని చేయుటకే అవతరించారని బైబిలు చెప్తుంది. ఆయన చిందించిన రక్తం ద్వారా ప్రతివారు పాపక్షమాపణ పొందేందుకు అర్హులే. అందుకు వారు చేయాల్సిందేంటన్న సందేహమున్నవారు కేవలం వారి హృదయపూర్వకంగా నోటితో ఆయన్ను వేడితే చాలంటుంది బైబిలు. మనుష్యులు పాపాల నుండి రక్షింపబడుట ఇంత సుళువా అన్పించుట లేదూ! సుళేవే సుమా!! ధనంగాని, బంగారం గాని,బలులుగాని, సమర్పించ నవసరం లేదు. శరీరాన్ని కష్టపెట్టే ఎటువంటి విధులూ ఆచరించ నవసరం లేదు. ఇప్పుడాలోచించండి! యేసుక్రీస్తు ఇచ్చు రక్షణ ఎంత సుళువో. అది జనులకెంత దగ్గరగా ఉందో. ఇంత దగ్గరగా నున్న రక్షణ దేవుని ఉచిత కృప మాత్రమే.




యేసుకి తమ హృదయాన్నిచ్చి మనస్సుమారిన వారిని లోకం మతస్థులనవచ్చు గాక! దేవునిదే మతం? ఆలోచించాలి. మతాలు మనుష్యులు ఏర్పరచుకొన్నవే గాని దేవుడేర్పరచినట్లు ఏ ఆధ్యాత్మిక వేత్తా చెప్పలేడు. ఒకవేళ కొందరు చెప్పినా నిరూపించలేరు. కాబట్టి యేసుక్రీస్తును నమ్మట కేవలం హృదయం ఆయనకు అర్పించుటే. అలా యేసుకు హృదయాన్ని అర్పించినవారు మారుమనస్సు పొంది, అప్పటి వరకు తమ జీవితంలో చేయని అనేక నూతన క్రియలు చేయుట లోకంలో ఎందరో చూడగలుగు తున్నారు. ఇట్టి సాక్ష్యం క్రీస్తుని అంగీకరించి, అనుసరించే క్రైస్తవు లందరి జీవితాల్లోనూ కనపడాలి. అట్టివారే క్రైస్తవులు. అది యేసు ద్వారా దేవుడు వారి యెడల చూపు చున్న ప్రేమకు సాక్ష్యం. అట్టి సాక్షులుగా ఉంటూ మేము లోకానికి అందరికీ తండ్రియైన దేవున్ని,ఆయన కుమారుడే గాక మా రక్షకుడైన యేసుక్రీస్తుని ప్రకటిస్తున్నాం. ఇది ఆయన మాకిచ్చిన ఆజ్ఞ. నెరవేర్చుట ఆయన శిష్యుల పని.

**ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకును శాంతికరమై యున్నాడు ★**

యేసుక్రీస్తు ఇచ్చిన ఆజ్ఞను బట్టి ఆయన శిష్యులంగా మేము ఆయనను ప్రకటిస్తున్నాం. ఆయనే మా జీవితాలకు 'సంరక్షకుడు'. అందుకే లోకంలో మాకేదున్నా, లేకున్నా ఆయన ఉన్నారని సంతోషిస్తుంటాం. ఆ సంతోషంతోనే సాగిపోతుంటాం. ఈ ప్రయాణం అనంతం. మా మరణాంతరం ఈ ప్రయాణం ఉంటుంది. తండ్రియైన దేవుని చెంతకు అనగా పరలోకం చేరేవరకూ ప్రయాణం అప్రతిహతంగా సాగుతుంది. ఇప్పటి మా జీవిత ప్రయాణంలో తోడుండి నడిపిస్తున్న ప్రభువైన యేసుక్రీస్తు వారే మమ్మల్ని పరలోకం చేర్చ సమర్ధులని బైబిలును బట్టి నమ్ముతున్నాం. 'ఆ పరలోకమే మా గమ్యం. క్రైస్తవులు ఈ లోకంలో ఎక్కడ జీవిస్తున్నా అదే వారికి నూతన యెరుషలేము. క్రైస్తవులు దేవుని ఇశ్రాయేలువారు'. అందుకే దేవుడు వారికి 'సంరక్షకుడు'గా ఉంటారని బైబిలు చెప్తుంది.

**ఆ 'కాలమున' యెహోవా యెరుషలేము నివాసులకు 'సంరక్షకుడు'గా నుండును ★**

ఆ కాలమునంటే... యేసుని, ఆయన మనుష్యుల కొరకు చేసిన రక్షణ కార్యమును అంగీకరించిన కాలమున అని అర్థం. మనం రక్షించబడాలంటే మనకంటే ఉన్నతుని దగ్గరకెళ్లాలి. ఇది అందరికీ తెల్సిందే. కాబట్టి 'యేసుక్రీస్తు దగ్గరకు చేరిన మమ్మల్ని ఆయన ఎంతమాత్రము త్రోసివేయలేదని ఘంటాపథంగా చెప్పగలం. అందుకు మా జీవితాలే సాక్షి. ఇట్టి సాక్ష్యాలు చూస్తున్న కొలదీ లోకంలో కన్పడుతూనే ఉంటాయి'. ఆయన్ని అంగీకరించి, అనుసరిస్తున్న వారందరిలోను ఇట్టి సాక్ష్యాలు లోకులు చూడగలరు. యేసును నమ్మటంటే కేవలం మనస్సు మారుటేయని మరోసారి చెప్తున్నా. లోకంలో ఎందరో తమ తాతలు, తండ్రులు ఎరుగని వారిని సహితం నమ్ముతూ కొలుస్తున్నారు. కానీ యేసుని నమ్మేందుకు, ప్రార్ధిం చేందుకు ఎందుకో సంశయిస్తుంటారు. కొత్తగా ఎవరు పుట్టుకొచ్చినా వారినీ నమ్మి పూజిస్తుంటారు. సృష్టిని పుట్టించిన దేవునిగా బైబిలు బయల్పరచిన యేసుని కొలిచేందుకు మాత్రం తటపటాయిస్తుంటారు. ప్రపంచంలో ఎవ్వరికీలేని ఆధిక్యత కేవలం యేసుక్రీస్తు వారికి మాత్రమే ఉందని అట్టి వారు గుర్తించుట అవశ్యం. అదేదనగా ఆయనలోనే మన బ్రతుకు గడుస్తుంది, నడుస్తుంది. ఆయన 'శకం'లోనే మన జీవన ప్రయాణం సాగుతుంది. ఆయన 'శకపురుషుడు'. ఇప్పటి వరకు లోకంలో ఎందరో కీర్తి గడించినా వారందరిని తోసిరాజని యేసుక్రీస్తునే లోకం యావత్తూ శకపురుషునిగా గుర్తించింది. ఆయన పేరునున్న సంవత్సరాల లెక్కలే మనల్ని ప్రతిదినం నడుపుతున్నాయి. నేటికి 2017 సంవత్సరాలని మనం నిత్యం వ్రాస్తున్న తేది, నెల, సంవత్సర అంకెలే మనకి గుర్తుచేస్తున్నాయి. ఎవరు చేసిన వస్తువుకు వారి పేరే ఎలా పెడ్తారో..... అలాగే ఆయన చేసిన సృష్టి ఆయన పేరునే లెక్కించబడుట మామూలు విషయమే! కానీ ఆలోచించువారికి ఈ విషయం సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుందనుట నిర్వివాదాంశం!! ఎమంటారు? ఓసారి ఆలోచించండి.

క్రైస్తవులు యేసు విషయంలో నమ్మకంగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా ఉంటున్న వారందరికి ఆయనే 'సంరక్షకుడు'. మనల్ని అంతం వరకు స్థిరపరచే 'సంరక్షకుడు' ప్రభువైన యేసుక్రీస్తే. అందుమాకెట్టి సందేహమైనా, ప్రశ్న అయినా లేదు. ఎందుకంటే మాకు బైబిల్లో గల వాక్యాలే అందుకు ఆధారంగా కన్పడుతూ నడిపిస్తాయి. వాటి ద్వారా ప్రభువే మనల్ని స్థిరపరుస్తారన్న బైబిల్లోగల ఓ వాక్యాన్ని చదవండి.... దేవుని యెరిగి బలపడండి.

**ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతమువరకు ఆయన మిమ్మను స్థిరపరుచును. ★**

ఇంతగా అభయమిస్తూ మనల్ని బలపరుస్తున్న **'దేవునికి స్తోత్రం'.**


## ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు

ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారములలో
ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు
ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు
సా॥ 5 గం॥ల నుండి రా॥ 8:30 ని॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో జరుగును

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

ప్రతి నెల ఆఖరి బుధవారము
రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.

## జీవపుమాటలు
టి.వి.కార్యక్రమము




**ఆరాధన ఛానెల్ లో**
ప్రతి రోజు ఉ॥ 2.00 గం॥లకు
**కల్వరి ఛానెల్ లో**
ప్రతి రోజు ఉ॥ 5.30 ని॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు
**రక్షణ ఛానెల్ లో**
ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు
**శుభవార్త ఛానెల్ లో**
ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు
**మెట్రో ఛానెల్ లో**
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు మరియు ప్రతి సోమవారము ఉ॥ 7.00 గం॥లకు
**గాస్పెల్ ఛానెల్ లో**
ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రాత్రి 7.00 గం॥లకు
**ప్రేమ సాక్షి ఛానెల్ లో**
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు

ప్రార్థన పూర్వకముగా అనుదిన వాగ్దానములతో సిద్ధపరచిన ఆకర్షణీయమైన తెలుగు మరియు ఇంగ్లీషు క్యాలెండరు యు.పి.ఎఫ్. ఆఫీస్‌లో లభ్యమగును. ప్రతి క్యాలెండరు వెల రూ.50/- మాత్రమే

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్

1-9-52/E/3, ఈ-సేవకు ఎదురుగా ఉన్న
గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్,
హైదరాబాద్-20. ఫోన్: 040-27624030, 27624031

## యు.పి.ఎఫ్. సేవా కార్యక్రమాలు

**ఆదివారము** : ప్రభాత ఆరాధన
ఉ॥6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
: సండే స్కూల్
ఉ॥7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో
: సాయంకాలపు ఆరాధనలు
"ఇంగ్లీష్ ఆరాధన"
సా॥4.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు &
"తెలుగు ఆరాధన"
సా॥6.00 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
స్థలము: ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్.

**సోమవారము** : "మదర్స్ ఫెలోషిప్" మరియు " మెన్స్ ఫెలోషిప్"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు
**మంగళవారము** : "దేవుని నామములు"
ఉ॥10.00 గం॥ల నుండి మ॥1.00 గం॥ వరకు
"బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
**బుధవారము** : "బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
**గురువారము** : "ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము"
సా॥5 గం॥ల నుండి రా॥8.15 ని॥ల వరకు
**శుక్రవారము** : "ఉపవాస ప్రార్థన"
ఉ॥ 10 గం॥ల నుండి 1 గం॥ వరకు మరియు
సా॥5 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
**శనివారము** : "వృద్ధుల సహవాసము"
సా॥3.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు
"యౌవనస్థుల కూడిక"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు

ప్రతి రోజు ఉదయకాల ప్రార్థన ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు యు.పి.ఎఫ్. రాంనగర్‌లో జరుగును.

ప్రతి రోజు ఉదయము 5గం॥ల నుండి రాత్రి 9గం॥ల వరకు మందిరము తెరచి ఉంచబడును. వ్యక్తిగతముగా ఆలయములో ప్రార్థనలు చేసుకొనవచ్చును. అవసరతల చొప్పున గృహ సందర్శనములు, రోగుల కొరకు ప్రార్థనలు జరుపబడును. 'దెబోరాస్వరం' పత్రిక చదివి దైవదీవెనలు పొందండి. జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన 'దేవుని వెయ్యి నామముల ప్రసంగముల పుస్తకములు'(1 నుండి 7),పాటల సి.డి.లు, ప్రసంగముల ఆడియో సి.డి.లు, వి.సి.డి.లు మరియు 'విశ్వాసి యాత్ర కీర్తనలు' (1000 పాటలు) పుస్తకము యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

యు.పి.ఎఫ్. ప్రార్థన గోపురములో ప్రతి రోజు ఉ॥ 5.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు ప్రార్థన జరుగును. మీ ప్రత్యేక ప్రార్థన అవసరతలను మాకు తెలపండి.

యు.పి.ఎఫ్. పరిచర్య కొరకు ప్రార్థించగలరు.
www.joycherian.com
www.unitedpeoplesfellowship.org


# సవాళ్లు చేస్తున్న సాక్ష్యం లేనోళ్లు?!

దేవుని జ్ఞానంలేనోళ్లు, బుర్రకొచ్చింది బోధిస్తున్న, బోధించినోళ్లు, అనవసర చాలెంజ్‌లు చేస్తున్నారు! ఇది రాష్ట్రవ్యాప్తంగా వాక్యాసక్తిగల క్రైస్తవుల్లో చర్చలకు తావిస్తోంది. అట్టి వారికి బుద్ధిచెప్పాలి. వారి దుర్బోధల్ని ఖండించాలి. తగు వివరణయిచ్చి వారి నోళ్లు మూయించాలి. వారి అభిమానులను యేసు వైపు మళ్లించాలన్న కోరిక బహుబలంగా వాక్యాసక్తుల్లో ఉంది. అది 'క్రైస్తవనాడు' దృష్టికి వచ్చింది. ఇంతకు ముందూ ప్రచురించాం.. ఇకపై ప్రచురిస్తూనే ఉంటాం. అందు మీకేమైనా సందేహాలు, ప్రశ్నలు ఉత్పన్నమైతే వాటిని సవివరంగా వ్రాసి, 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి పంపగలరని కోరుతున్నాం.

– ఎడిటర్

## ఇకపై యూట్యూబ్ లో...!




బ్రదర్ వైకెయార్ సంచలనాత్మక రచనలు 'క్రైస్తవనాడు'లో పాఠకులకు సుపరిచితమే. మాబోటి అనేకుల కోరికపై బ్రదర్ వైకెయార్ సంచలనాత్మకమైన వివరణలను ఇకపై యూట్యూబ్‌లో చూడగలరు. ఆ యా వివరణలు సంభ్రమాశ్చర్యాలకులోనుగావించక మానవు. చూడండి.. దుర్బోధలను ఖండించండి.. సత్యాన్ని మాత్రమే నమ్మండి.. ఆచరించండి అని కోరుతున్నాం. **– వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు**


<u>లోకోక్తులు</u>

**❖ జీవితంలో ఒక తలుపు మూసుకుపోతే మరో తలుపు తెరుచుకుంటుంది. కాని, మనం మూసుకుపోయిన తలుపువైపు చూస్తు కుమిలిపోతాం తప్ప మనకోసం కొత్తగా తెరుచుకున్న తలుపును గమనించం**
**- అలెగ్జాండర్ గ్రాహంటెల్.**

**❖ నువ్వు నువ్వుగా ఉంటే, నిన్ను మించిన అర్హతలు ఉన్నవాళ్ళు, నీకంటే గొప్పవాళ్ళు ఎవ్వరూ లేనట్టే - ఫ్రాంక్ జె. గిబ్లిన్**

**❖ ఇది చాలా క్లిష్టమైన సమస్య అనే సాకు వద్దు. క్లిష్టమైనది కాకపోతే అది సమస్య ఎందుకవుతుంది.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





## క్రైస్తవ ముసుగులో ముష్టోళ్లు, మోసగాళ్లు!

లోకంలో వ్యక్తులెవరైనా ఏ పనీ చేయలేనప్పుడు, అయిన వాళ్లందరూ విడిచినప్పుడు గత్యంతరం లేక ముష్టెత్తు కుంటారని వింటుంటాం. ఎందర్నో చూస్తుంటాం. నమ్మిన వాళ్లని నట్టేటముంచే మోసగాళ్లని గురించీ వింటుంటాం. లోకం నానా రకాలుగా చెడిపోయింది కాబట్టే ఇవన్నీ జరుగుతున్నాయని సరిపెట్టుకుంటున్నాం. 'దేవుడు – భక్తి' అంటూ బయ ల్దేరిన వారెందరో ఆ పేరుతో ముష్టెత్తు కోవడం, మోసాలు చేయడం క్షమార్హం కాదు. చట్టం అలాంటోళ్లందరినీ శిక్షించాలని భక్తులే నేడు కోరుట ఎంతైనా అభినందనీయం. యేసుగాని, ఆయన శిష్యులుగాని చెప్పని, చేయనివాటిని నేడు ఆయనవారమంటూ ఎందరో చెబుతూ చేయుట కడుశోచనీయం. అనాథ పిల్లలను చదివిస్తామంటూ ఆర్ఫనేజ్ హోంలను నిర్వహిస్తూ విదేశీయుల మంచితనాన్ని డబ్బు చేసుకొంటున్న వారందరూ ముష్టోళ్లే! ఆ పిల్లల పేరుతో దొంగలెక్కలు, ఫోటోలు, వీడియోలు చూపుతూ సంపాదిస్తున్నారు. ఆ సొమ్మును ఇక్కడ స్థలాలు, పొలాలు, వాహనాలు కొనడానికి వినియోగిస్తుంటారు. వాటిని కాపాడు కోవడానికి రాజకీయనాయకుల పంచన చేరుతుంటారు.. వారికి హోటళ్లలో సన్మానాలు చేస్తూ తమ పబ్బం గడుపుకుంటారనుట నిజం. మరో రకమైన మోసగాళ్లైతే డాక్టర్ల అవతారాలెత్తి స్వస్థతనిస్తాయంటూ 'కొబ్బరి నూనె డబ్బాలు', 'చేతి రుమాళ్లు, 'ప్రార్థన చేసుకునే చాపలు', 'యెరూషలేము వస్తువులు' అంటూ యేసు శిష్యులకే తెలియని రకరకాల మోసకరమైన వ్యాపారాలు చేస్తూ, స్కీముల పేరట అమాయక విశ్వాసుల్ని దోచేస్తున్నారని అంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. ఇలాంటోళ్లందరి భరతం మోఢీ ప్రభుత్వం పట్టాలనీ వారు కోరుతున్నారు. పడుతుందన్న నమ్మకాన్ని క్రైస్తవులనేకులు కలిగున్నారు. ఇలాంటి విషయాల్లో రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల వైఖరేంటో వేచి చూడాల్సిందే!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C*** **: 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★


'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



## నిన్ను అనేక జనములకు జనకునిగా నియమించితిని ★

మనుష్యులు పుట్టినది మొదలుకొని చనిపోయేంతవరకు అనేక రకములుగా జీవించుట చూస్తున్నాం. వారిలో దేవుని కోసం బ్రతికే వారికన్నా తమ కోసం తాము బ్రతికే వారి సంఖ్య అధికమన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే వారికోసమే బ్రతకడానికి పుట్టారనుకుంటున్నవారే అనేకులు. అట్టివారు జీవితంలో వేరే వాటికి చోటు లేకుండా వారి స్వలాభాలకే కోసమే బ్రతకడం సాధారణంగా చూస్తుంటాం. అట్టివారికి దేవుని అవసరం కోరికలు తీర్చుకొనుటకే ఉంటుంది. ఎప్పుడో ఓ సారి... ఎవరో ఒకరు... దేవునికోసం చెప్పిన మాటలను తమ జీవిత చరమాంకంలో కొందరు గుర్తుచేసు కుంటుంటారు. వారి జీవితంలో దేవునికోసం బ్రతికేది, చేసేది అతి తక్కువగానే కన్పడుతుంది. ఇలాంటి జీవితం దేవున్నెరిగిన అనేక మంది క్రైస్తవుల్లో కూడా ఉండుట బాధాకరం. జీవితంలో యవ్వనం అంతా వారి కోసం బ్రతకడం, వృద్ధాప్యంలో దేవుడు నన్ను పిలిచాడని అనడం సర్వసాధారణమైపోతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత దేవుని కోసం బ్రతకాలని అనుకుంటున్నారే తప్ప యవ్వనం నుండే దేవుని కోసం బ్రతుకుదామని అనుకోరు. ఇది అనేకుల్లో మనం చూడగలం. బ్రతికనంత కాలం నా కుమారుడు ప్రయోజకుడు కావాలని వాడి వల్ల మంచి పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నారు. కాని కొందరి జీవితాల్లోనే అలా జరుగుతుంది. కారణం ఏమిటని ఆలోచిస్తే... వారి పెంపకంలో లోపమే అని తెలుస్తుంది. వారి పిల్లల్లో ఊహలకు సంబంధించిన అనేక ఆలోచనలను బహు ఘనమైనవిగా భావిస్తూ వారిని పొగడుతుంటారు. వాటిని ఖండించక, దేవుని శిక్షలోనూ, బోధలోనూ పెంచక వీరే పిల్లల విషయంలో తప్పు చేస్తుంటారు. తద్వారా ఆయా పిల్లలు ఎదుగుతున్న కొలది వీరికే సంకటంగా పరిణమిస్తారు. మరి కొందరు లోకానికి కంటకులుగా మారుతారన్నది నిజం. అప్పుడు బాధపడి ఏం ప్రయోజనం? వారు ఇలా తయారైయ్యేందుకు కారణం వారు దేవుని లేఖనాలను బాల్యం నుండి ఎరుగక, పాటించకపోవుటేనని లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. నా కన్నా ఎక్కువ ఎవరిని ప్రేమించకూడదని దేవుడు తన పరిశుద్ధ గ్రంథమందు చెబుతున్నారు. ఇది చదివిన అనేకులు కూడా దేవుని మాటను పెడచెవిన పెట్టి వారి పిల్లలను అమితంగా ప్రేమించడం జరుగుతుంది. దానివల్ల వారి పిల్లలను కోల్పోతున్న వారిని ఎంతో మందిని మనం చూస్తున్నాం. ఇదీ నేటి అనేక క్రైస్తవుల పరిస్థితి. మనం మన పిల్లల కన్నా దేవున్నే ఎక్కువ ప్రేమిస్తే మన పిల్లలను ఆయనే మనకంటే జాగ్రత్తగా, ప్రేమగా చూసుకుంటారు.ఈ సంగతి అందరూ గ్రహించేదెప్పుడో? ఇది చదివిన మీరైనా గ్రహిస్తే నాకు సంతోషం.అందును బట్టి దేవున్ని స్తుతిస్తాను. ఎందుకంటే మనం మన పిల్లలకంటే దేవునికే ఎక్కువ విలువిస్తున్నాం కాబట్టి. అబ్రహాము తన వృద్ధాప్యంలో ఉన్ననూ తనకు అనుగ్రహించిన బిడ్డను దేవుడు అడిగితే సంతోషంగా నిస్సందేహంగా అర్పించుటకు పూనుకున్నాడు. ఎందుకంటే దేవుడే ఆ బిడ్డను ఇచ్చాడు, దేవుడే తీసుకుంటున్నాడు అనే ఆలోచనాదృక్పథంలో అబ్రహాము ఉన్నాడు. దేవుడు తన సంకల్పం ప్రకారం నరులను భూమి మీద చేసి వారికి ఏవి కావాలో వాటిని ముందుగానే సిద్ధపరిచారని మనం నమ్ముతున్నాం. అలాగే అబ్రహాము విషయంలో కూడా నీవు అనేక జనములకు తండ్రివి అగుదువని దేవుడు పలికారు. వారు బ్రతికున్న కాలంలో వారు ఆ మాటయొక్క నేరవేర్పును సంపూర్ణంగా చూడలేక పోయారన్నది సత్యదూరం కాదు. దేవుడు మాట తప్పని వాడు కాబట్టి తప్పక తన మాటను అబ్రహాము యెడల నేరవేర్చారు. నీకు బిడ్డ పుడతారని చెప్పిన దేవదూతలను శారాయి చూచి నవ్విందని బైబిలునందు చూడగలం. గాని పిల్లలు పుట్టేందుకు యౌవ్వనం వృద్ధాప్యం అనేవి దేవునికి అసలు అడ్డురావని వారు గుర్తెరగలేదు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుటకు ఏదైనా చేయ సమర్థులని గ్రహించుటే గొప్ప సంగతి. అబ్రహాము దంపతులు తమకు పుట్టిన బిడ్డను దేవునిలో పెంచారు. అప్పటికే అబ్రహాముకు వృద్ధాప్యంలో ఉన్నాడు. దేవుడు నా గర్భంనుండి అనేక మంది జనంగాన్ని తయారు చేస్తారని చెప్పిన దేవుని మాట అబ్రహాముకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనుట నిర్వివాదాంశం. అది ఆయన ఊహించిన సంభవం కాదు. దేవుడు పుట్టిన ఒక్క బిడ్డను ఇచ్చేయమన్నప్పుడు అదేంటి దేవుడు ఇచ్చేయమంటున్నారు మరి అనేక జనంగాన్ని రప్పిస్తానన్నారు కదా మరి దేవునికి ఈ కోరికేంటి అన్న సంశయం అబ్రహాములో మనము ఏకోశాన చూడలేము. కాబట్టే ఈ లోకంలో మనందరికి (విశ్వాసులకు) తండ్రిగా ఓ గొప్ప స్థానాన్ని దేవుని వలన అబ్రహాము పొందగలిగాడు.

దేవుడు బిడ్డను బలి ఇమన్నప్పటికి శారాయి ద్వారా ఒక బిడ్డకు తండ్రిగా ఉన్న అబ్రహాము దేవుని మాటకు లోబడ్డాడు కాబట్టే దేవుడు ఆయనను అనేక జనములకు తండ్రిగా చేసారు. అందునుబట్టి ఆయన అనేక జనములకు తండ్రిగా మన బోటి వారిచే పిలువబడుతున్నాడు.

తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులుగాను చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియైయున్నాడు. న

పై దేవుని వాక్యం అబ్రహాముకు అనేక తరాల తర్వాత యేసు క్రీస్తు తదనంతరం వ్రాయబడినదిగా బైబిల్లో చదువుతున్నాం. అంటే అప్పటి వాగ్దానాన్ని దేవుడు మరోసారి యేసుక్రీస్తు శిష్యుడైన పౌలుచే అప్పటి తరము వారికి గుర్తుచేసారు. దేవుని వలన అబ్రహాముకు కలిగిన ఆ ఘనత లోకంలో నాటి నుండి నేటి వరకే కాదు గాని ఈ యుగాంతం వరకు ఉంటుంది. ఈ ఆశీర్వాదం లోకాంతం వరకు అబ్రహాముకు ఉంటుందనుట మన హృదయాలను ఎంతో ఆనందింపజేయాలి.

దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చేవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు. న

దేవుడు అబ్రహాము కుమారుడితో ఒక వంశాన్నే ఏర్పరిచారు. చివరకు దేవుడు తనను పరిచయం చేసుకోడానికి కూడా వారి పేర్లను వాడుకున్నారు. అదేమనగా.....నేను అబ్రహాము ఇస్సాకు యాకోబు దేవుడను అని లేఖనాల్లో వ్రాయించిన దేవుని మనస్సును చూడగలం. దేవునికి వారి పేర్లను వాడుకొనే అవసరతే లేదు. కాని వారి పేర్లను వాడుకున్నారంటే వారి జీవితంలో దేవునికి వారు ఇచ్చిన గౌరవం, విలువ అంతటిది. ఇది మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన జీవితాల్లో దేవుని మాటకు లోబడి ఆచరించాలి.

కుమారుల కుమారులు వృద్ధులకు కిరీటము.
తండ్రులే కుమారులకు అలంకారము. న

చూసారు కదా దేవుని లేఖనం. ఆయన మనకు తండ్రి. ఆయనే మనకు అలంకారముగా ఉండాలే గాని ఈలోకంలో ధనం, హొదా, పేరు, పలుకుబడి కాదు. ఆయన అలంకారముగా ఉంటే లోకంలో ఎవరికీ లేని ఘనతను మనకు ఇస్తారన్నది గుర్తించండి. దేవునిలో ఎదిగేందుకు లేఖనాలను ధ్యానించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

అనేక క్రైస్తవ ఇండ్లు..
వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్ - బ్రదర్ వైకెయార్ రాబోవు 'క్రైస్తవనాడు' లో

చాకిరేవు

# నేటి క్రైస్తవ్యం ఏ దిశగా పయనిస్తున్నది?

■ సిలువ మోస్తూ వీధుల్లో ఊరేగుట ■ సంఘాల్లో రాజకీయాలు

నేటి మన సమాజంలో క్రైస్తవం కొంత పుంతలు తొక్కుతున్నది. మనం ఇతరులతో మమేకం అయి క్రీస్తుస్వరూపాన్ని మనలో వారు ఆకలింపు చేసుకొనేలా వారి మధ్య మెలగాలి. అంతేగాని వారితో కలసి, వారి ఆచారవ్యవహారములను మనం అనుకరించడం అనేది క్రీస్తు బోధనలోని సారాంశం మాత్రం కాదు. కేవలం ఆత్మ సత్యం. అనేవి ప్రధాన అంశాలు అని ప్రతి విశ్వాసికి తెలుసు. తెలిసి కూడ క్రైస్తవ్యాన్ని కించపరచే విధంగా మనమే మన ఆచార సరళిని వారి ఆచార సరళికి దగ్గరగా మలచుకోవడం దురదృష్టకరం. ఉదాహరణకు గత నెలలో జరిగిన శుభ శుక్రవారం యొక్క ప్రాముఖ్యతను ఒక్కొకరు ఒక్కోవిధంగా అర్థం చేసుకోవడం మాత్రం శోచనీయం! క్రైస్తవులంతా ఆ మహిమాన్వితుని యజ్ఞఫలాన్ని అందిపుచ్చుకున్నాం. యజ్ఞ పురుషుని సిలువ యాగాన్ని రక్త ప్రోక్షణ సంకల్పాన్ని హృదయంనిండా నింపుకొని సమయం దొరికిన కొలదీ సమాజ పూర్వకంగా, ప్రార్థనలతో, సంఘీభావంతో, ఆయన సిలువ మాటల ప్రభావం, కీర్తిస్తూ, స్తోత్రిస్తూ, ఆయనను స్తుతి ఆరాధన చేస్తూ ఒకరినొకరు హెచ్చరించుకొని, ఆరాధన భావాన్ని నింపుకొని ఆ నిత్యజీవ ప్రతి ఫలాన్ని మనసారా ప్రతిబింబిచుకొన్నాం సంఘాలలో. అయితే! దానికి కొంతమంది వక్రభాష్యం చెప్పుకొని వేరు విధంగా సిలువ ప్రభావాన్ని సమాజంలో వక్రీకరించారు. తన్ను వెంబడించువారు తన్ను తాను తన సిలువనెత్తుకొని వెంబడించాలన్న క్రీస్తు బోధనలోని సారాంశాన్ని ఇతరుల ఆచార సరళికి దగ్గరగా మలచుకోవడమే బాధాకరంగా ఉన్నది. ఎవరికి వారు వారే సిలువ మోసుకొనుచూ సిలువ వేయించుకొనుచూ గ్రామాల్లో ఊరేగింపుగా (కొందరు) వెళ్లడం మాత్రం మన జీవపుదాత యేసు క్రీస్తుని అవమానపరిచినట్లే. ఇక్కడ మనం గుర్తు పెట్టుకోవలసింది మనకు ఇతరుల సాంప్రదాయానికీ తేడా ఏముంది? వారు అనేక విధాలుగా ఆచారపరంగా పురవీధుల్లో ఊరేగి స్తుంటారు. పెళ్లిల్లు కూడా చేస్తుంటారు.



వివేకవతి.జో.
అధ్యక్షులు
నెల్లిమర్ల బాప్టిస్ట్ సంఘం

సజీవుడైన క్రీస్తు స్వభావాన్ని కల్గివున్నవారి చర్యలు అందుకు భిన్నమని బైబిలు స్పష్టం చేస్తుంది. వారికీ మనకీ ఉన్న నిబంధన తేడాలేమిటి? మనకు మనం సిలువ వేసుకోవడం అంటే శిలువ భారంలోని రక్తప్రోక్షణ మానవ పాపపరిహారమైందనే సత్య సువార్త భారాన్ని మన భుజస్కంధాలపై వేసుకొని సమాజంలో నిందను భరిస్తూ సిలువ త్యాగాన్ని చాటి చెప్పాలి. క్రీస్తు తిరిగి వచ్చువరకూ మరణపునరుత్థానాలను చాటించాలి. వాక్యపరిచర్య ద్వారా వాక్యామృతాన్ని ప్రతివారు విశ్వాసంతోనే పొందుకోవాలి. సజీవయాగం కొరకు క్రైస్తవులమైన మనం క్రీస్తు యేసుకు కల్గిన మనస్సుతోనే ప్రేమ, సత్యాలను మనలో చూపించాలి. ఆయన సిలువనెత్తుకొని నడవడమంటే సువార్త పట్ల భారం కలిగి ఉండటమే సిలువనెత్తుకోవడం. సిలువనెత్తుకొని నడిచేబాట రక్షణార్థమైనది ఇరుకైనది పవిత్రమైనది. అల్లరితో కూడిన ఆటపాటలతో కూడినది మాత్రం కాదు. ప్రభావ మహోత్మ్యములు గలది. ఈ పరమ సత్యం సంఘాన్ని నడిపే దైవసేవకులు నూతన విశ్వాసులకు కల్గించాలి. ఇతరులలోనుంచి క్రీస్తు ప్రేమను పొందుకున్న నూతన విశ్వాసికి తప్పుదోవ పట్టించకూడదు. క్రీస్తు సిలువ స్వరూపంలోని శ్రమలు మనలను ఉత్తేజపరచి శ్రమలో ఉన్న వానిని ఆదుకునేట్లు చేయాలి. క్రీస్తు శిలువలో మరణించి, మృత్యుంజయుడైనాడు. ఆ సత్యాన్నిమాత్రం చాటాలి. పాపభారం మోసుకొను పోవుచున్నవారి పాప భారాన్ని దింపాలి.. వాక్యసత్యం ద్వారా! కనుక సిలువలను మోసుకొంటూ వీధుల్లో తిరిగేటువంటి చర్యలను ఖండించాలి. ముందుగా ఆ యా గ్రామాల్లో సువార్తికులుగాని, సేవకులుగాని ఇటువంటి చర్యలకు పాల్పడకుండా వారికి నిజమైన వాక్యోపదేశం చేయాలి? నీవు నేను సిలువవేయించుకొని కొరడాలతో కొట్టుకొనుచూ ఊరేగింపులో పాల్గొంటే రక్షణ సువార్త అవుతుందా? మరునాడే ఆ చర్యను మరచిపోతారెవరైనా. సిలువలో దేవుని కుమారుడు చేసింది ఆయనకొక్కనికే సాధ్యం. అది దేవుని సంకల్పం. యేసుక్రీస్తుని పవిత్ర రక్తం ద్వారానే మానవుని పాప విమోచనం. ఇది ఇతరులను విశ్వాసులుగా మార్చే ప్రక్రియ... బోధనే నీనా కర్తవ్యం. క్రైస్తవం అంటే క్రీస్తునెరుగని వారిని ఆచారపరంగా మలచడం కాదు. సువార్త సిలువ భారం మోద్దాం ప్రతీరోజు. శుభ శుక్రవారంనాడేకాదు అనుదినం భారభరితంగా ప్రార్థిద్దాం. సువార్తికుల కొరకు చేయూతనందిద్దాం. పులిని చూచి నక్క వాతవేసుకున్నట్లు నిత్యజీవ ప్రధాత యేసుక్రీస్తుని సత్యసువార్త అర్థం చేసికోలేని అవిశ్వాసులతో విజ్జోడుగా ఉండవద్దు. కారణం - ఆ మధ్య ఎక్కడో కొండచరియలో రాళ్లు కరిగి క్రీస్తును బోలిన ముఖ స్వరూపంగా అగపడిందని, అక్కడే క్రీస్తు వెలిసాడని, క్రైస్తవులే తండోప తండాలుగా వెళ్లి దర్శించుకున్నారని పత్రికలలో రావడం చూసాము. ఇదేనా? ఆత్మ స్వరూపి అని పూజించుకుంటున్న క్రైస్తవ విశ్వాసి చర్య? ఆయన ఎక్కడపడితే అక్కడ చెట్టులోనో, కొండల్లోనో వెలిస్తే ఆత్మారాధన ఎందుకు? మన దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధాత్మ ద్వారా విశ్వాసిని బలపర్చువాడు. అందులకే మనం సంఘంలో సహవాసంగా పరిశుద్ధాత్ముని కొరకు వేడుకుంటాం. గాన ప్రతిగానాలతో ఆయనను స్తుతిస్తాం. హెచ్చరించుకొంటాం. మర్యాదగా, క్రమంగా ఆత్మతో ఆరాధిస్తాం. పరిశుద్ధాత్ముని వేడుకోందాం. సత్యమార్గాన విశ్వాసులందరినీ నడిపించాలని. నిన్న మొన్న జరిగిన సంఘటనలు కూడ విద్దూరంగానే ఉన్నవి. ప్రతి భారత పౌరుని హక్కు ఓటు వినియోగించుకోవడం. అంతేకాని ఏ రాజకీయ పార్టీని గూర్చి మనం ఆరాధన జరిగించుకొనే సంఘాలలో బేధాభిప్రాయాలు కల్గించే విధంగా ప్రచారం చేయడం క్రైస్తవ సంఘానికి తగదు. మన విశ్వాసేకావచ్చు, ఇతరులు కావచ్చు, అభిమాని కావచ్చు నీకు నచ్చిన నాయకుని ఎన్నుకొనే స్వాతంత్ర్యం నీకు నాకూ ఉంది. మతపరమైన మన చక్కని సాంప్రదాయం మనం మీరవద్దు. ఆరాధించవలసిన చోట ఇటువంటి ప్రతిచర్యలకు ముందుగా కాపరులే తావివ్వకూడదు. ముందుగా కాపరి సహవాసానికి మార్గదర్శిగా వ్యవహరించాలి. కానీ, కొందరుకాపరులే రాజకీయ రంగు పులుముకున్నది కాక, క్రైస్తవసంఘ మట్టుమర్యాదలను కాలరాయడం సబబుకాదు. క్రైస్తవ సమాజం వేరుగా ఉంటుందని తెలుసుకొనేదెలా? అందుకే అందరం కలసి ప్రార్థిద్దాం. సత్య మార్గమును సరిగా అర్థం చేసికొందాం. పరిశుద్ధాత్మశక్తిని ఆహ్వానిద్దాం. లోకానికి మాదిరిగా ఉందాం. దేవుడు మనకి తోడైయున్నాడు - ఆమెన్.

**శ్రీమతి వివేకవతి.జో గారు 'క్రైస్తవనాడు' పేపరుకు చాన్నాళ్లుగా రచనలందిస్తూ సహకరిస్తున్నారు. అందుకు 'క్రైస్తవనాడు' కుటుంబం ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతోంది. ఆమె రచించిన ఈ రచన 'చాకిరేవు'లో పాఠకులకు అందిస్తున్నాం. 'చాకిరేవు'లో ఇతరులు వ్రాసిన వాటిని ప్రచురించుట 'క్రైస్తవనాడు'కో క్రొత్త అనుభవం. అందుక్కారణం ఇప్పటివరకు ఈ శీర్షికలో నా స్వరచనలుండేవి. ఇకపై కూడా 'క్రైస్తవనాడు'ల్లో ప్రచురించబడే ప్రతి శీర్షికకు అనుకూలమైన రచనలు పాఠకులైన మీరు కూడా పంపొచ్చు. వాటినీ ప్రచురిస్తాం. అలా మనం కూడి సహకరించుకొంటూ ప్రభువు పరిచర్యలో మరింత ముందుకు సాగాలని ఆశిస్తున్నాం. - ఎడిటర్**

# మగాడు



పి.ఇమ్మానుయేలు,
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

'ఏవండీ! మా నాన్నగారికి వంట్లో బాగోలేదట. ఫోన్ వచ్చింది'

'అయితే ఏమం టావు?'

'ఒకసారి వెళ్ళి చూసొస్తానండి. దగ్గరేకదా'

'ఇప్పుడా? ఇప్పు డు వీల్లేదు రేప ట్నుంచి మా ఆఫీసులో వర్కు ఎక్కువగా ఉంటుంది! ఇంటికి ఆలస్యంగా కూడా వస్తాను. నువ్వెళ్ళిపోతే ఇంట్లో ఎలా గడుస్తుందనుకుంటున్నావు?

'ఒక్క రెండు రోజుల్లో వచ్చేస్తానండి'

'నువ్వు మరేం మాట్లాడకు. మీ నాన్నగారికి ఇప్పుడు వంట్లో బాగానే ఉండి ఉంటుంది. వద్దామనుకున్నాను గాని వీలులేకపోయింది అని ఒక ఫోన్ కొట్టు చాలు'.

'అదేమిటండి? కన్న తండ్రికి వంట్లో బాగోలేకపోయినా పంపించరా?'

'నీకు కన్న తండ్రే ముఖ్యమా? కట్టుకున్న మొగుడు ముఖ్యమా?' చెప్పు..

పెళ్లయ్యాక ఆడదానికి మొగుడి తర్వాతే ఎవరైనా? నువ్వెళ్ళిపోతే నా సంగతి ఎవరు చూస్తారు? అందులోనూ చలికాలం కూడాను!

'అవతల మా నాన్నగారికి వంట్లో బాగోలేకపోతే మీరిలా అంటే ఎలాగండి?'

ఎలాగంటే అలాగే! నువ్వు మాత్రం యిప్పుడు వెళ్ళడానికి అవదు! నేను పంపించను. పొద్దనగా ఆఫీసుకు వెళ్ళిపోయి చచ్చీ చెడి చాకిరీ చేసి సాయంత్రానికి ఇంటికొస్తే కాఫీయిచ్చే దిక్కుకూడా లేకుండా నేను ఇబ్బంది పడితే నీకు బాగుంటుందా? నీకు మనస్సు ఎలా ఒప్పుతుంది! నిన్నసలు దేనికి పెళ్ళి చేసుకున్నది?

'ఇంతకీ మీరనేది ఏమిటి? పంపించనంటారు? అంతేనా?

'అంతే'

'ఒకవేళ మీరు వద్దన్నా నేను వెళితే?'

'ఒకవేళ అలాంటిది జరిగితే నువ్వు అక్కడే ఉంటావు. మళ్ళీ ఇక్కడికి రానక్కర్లేదు. అంతో ఇంతో చదువు వెలగబెట్టావుకదా. నీకు మొగుడంటే లక్ష్యంలేదే.'

సునీత భర్తవైపు అదోలా చూసింది. ఆ చూపుకి సాల్మన్ ఉలిక్కి పడ్డాడు.

తర్వాత కొన్ని నెలలకు.......

సునీత ఇకా పుట్టింట్లోనే ఉంది. సాల్మన్ మాత్రం మాసిన గెడ్డంతో, లంఖణాలు చేసిన వాడిలా నీరసంగా అయిపోయి సునీతను తలుచుకుంటూ తన తప్పులు తెల్సుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆఖరుకి వుండబట్టలేక సాల్మన్ సునీతను తీసుకురావడానికి బయల్దేరాడు. గుమ్మంలో నిలబడిన భర్తని చూసి పాపం సునీతగుండే కరిగి నీరైపోయింది. ఒక్క అంగలో అతని వద్దకు వెళ్ళింది. అంతలోనే తను పుట్టింటికి అతనికి చెప్పకుండా రావడానికి గల కారణం జ్ఞాపకం వచ్చి అతనికి దూరంలోనే ఆగిపోయింది.

'సునీతా'? సాల్మన్ కంఠం పేగిలింది.

పెళ్ళయినప్పటినుంచీ అంత సౌమ్యంగా అతనెప్పుడూ పిలువలేదు. అందకే ఆశ్చర్యంగా చూసింది.

'సునీతా!... నిన్ను నాతో తీసుకు వెళ్దామని వచ్చాను. నన్ను క్షమించు. మీ నాన్న గారికెలా ఉంది.' సాల్మన్ అలా అడిగే సరికి మొదట సునీత తెల్లబోయింది.

'ఎందుకు గొడవపెట్టు కోవడం అని బాగేనే ఉన్నారు' అంది.

'జరిగింది మర్చిపోదాం. నేనంత దురుసుగా ప్రవర్తించకపోవల్సింది. నువ్వు లేకపోతే నేనుండలేను సునీతా! పద వెళ్ళిపోదాం. సునీత సూటిగా అతని వైపు చూసి 'మర్చిపోదాం అని ఎంత తేలిగ్గా అనేశారండీ? మీరు అన్ని విధాలా మీ అవసరాలు తీర్చే బానిసగా చూసారే తప్ప, నాకూ ఒక మనసనేది ఉంటుందని, నేనూ మనిషినని ఎప్పుడైనా భావించారా? అసలు ఆలోచన ఎప్పుడైనా మీకు వచ్చిందా? పెళ్ళయిన తర్వాత ఆడదానికి తన భర్త, తన సంసారమూ ముఖ్యమే. కాదనలేదు. కాని, కుమార్తెగా నాకు తండ్రి కూడా ముఖ్యమేనండి. ఇన్నేళ్ళు పెంచి పెద్దచేసి మిమ్మల్ని ప్రయోజకుడిగా తీర్చిదిద్దిన మీ తల్లిదండ్రులు మీకు మాత్రం ముఖ్యం కాదా? మీ నాన్న గారికి వంట్లో బాగోలేదని తెలిస్తే మీరు వెళ్ళరా? ఆడది అంతేనండి! 'మా నాన్నకి వంట్లో బాగోలేదు. రెండ్రోజుల్లో చూసి వచ్చేస్తానంటే ససేమిరా పంపనన్నారు మీరు. ఒకవేళ నేను గడపదాటినా మళ్ళీ రానవసరం లేదన్నారు. అంత వరకు ఎంతో సహనంతో మీరు ఏమన్నా అణిగి మణిగి ఉన్నాను. నా పెళ్ళి మీరు కోరిన ప్రకారం ఘనంగా చేసి అప్పులపాలైన మా నాన్నగారికి ఈ వయస్సులో జబ్బుచేస్తే సేవచేయడానికి కాదు కదా కనీసం చూసి రావడానికైనా వప్పుకోని మీ కసాయి మనస్తత్వం నేను భరించలేకపోయాను. ఆడదానికి సహనం సహజగుణం. సహనం చచ్చినప్పుడు. ఆడది శక్తిస్వరూపిణిగా మారుతుంది. ఆడది అబల అనుకోవడం పొరపాటు. ఆరోజు నేను వెంటనే బయల్దేరి రాబట్టే నా తండ్రిని నేను దక్కించుకోగలిగాను. ఆమె మాటల్లో ఎంతో ఆత్మ విశ్వాసం ఉంది. సాల్మన్ సిగ్గుతో తలవంచుకున్నాడు.

సునీతా! మనుషులు దూరమైనప్పుడే మమతలు పెరుగుతాయంటారు! నీ ఎడబాటులోనే నీ విలువనాకు తెలిసింది. నేనెంత మూర్ఖంగా ప్రవర్తించానో తెలిసి సిగ్గు పడ్డాను. నన్ను క్షమించు అన్నాడు సాల్మన్. సునీత నమ్మలేనట్లుగా చూసింది. అవును సునీతా ఇంకెప్పుడూ ఇలా మూర్ఖంగా ప్రవర్తించను. నిజాయితీ అతని కళ్ళల్లోని నిర్మలత్వం ఆమెకి అతనిపై నమ్మకాన్ని కలిగించాయి.

**'పురుషులుకూడ తమ సొంతశరీరములవలె తమ భార్యలను ప్రేమింపబద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించు కొనుచున్నాడు. తన శరీరమును ద్వేషించినవాడెవడునూ లేడుగాని ప్రతి వాడును దానిని పోషించి సంరక్షించుకొనును.'**

- ఎఫెసీ 5:28-30



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే...
దుర్భోధకులకు చెక్ పెట్టే....?!
అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సుళువుగా నేర్పే...

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

❑ ఆస్తులు పోగేసుకున్న వారు ఆధ్యాత్మిక నాయకులా? ❑ విలాసవంతమైన భవన సముదాయాలున్న వారు దైవాంశ సంభూతులా? ❑ చుట్టూ భజన పరులను ఏర్పరచుకున్న వారు దేవుని గూర్చి ఏం చెబుతారు? ఎలా చెబుతారు?
❑ భక్తి ముసుగులో వేలాది కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుంటే 'దేవుడు' చూస్తూ ఎలా ఊరకుంటున్నారు?

# శరీరధారి దేవుడా..!?

**లో**కంలో ఆధ్యాత్మిక నాయకులెందరో! ఆ లెక్కకు అంతేలేదు. అందులో అనేకులు లోకుల దృష్టిలో దేవుళ్లుగా దేవతలుగా చలామణి అయిపోతున్నారు. అట్టివారిలో అనేకులపై కుప్పలుతెప్పలుగా విమర్శలు వస్తున్నాయి. వాటిపై కొందరు స్పందిస్తే మరి కొందరు తమకేంపట్టనట్లు ఉండిపోతుంటారు. విమర్శలు వచ్చినప్పుడు వివరణ ఇచ్చుట విజ్ఞుల లక్షణం. కొన్ని చోట్ల అట్టి నాయకుల భక్తాగ్రేశ్వరులు విమర్శించినవారిపై దండయాత్రలు గావిస్తుంటారు. దీన్ని ఆ నాయకులూ ఖండించరు. తద్వారా ప్రజల్లో మరనేక ప్రశ్నలు రేగుతుంటాయి. జవాబు చెప్పేవారే అరుదు. ఆధ్యాత్మిక నాయకులన్నవారు ఎలా ఉండాలి? ఎలా ఉంటే వారు ఆధ్యాత్మిక నాయకులుగా గుర్తించబడగలరు? లోకులు వారినెలా గౌరవిస్తారు? ఆ గౌరవం శాశ్వతంగా ఉండాలా? వద్దా? ఇత్యాది వివరణల సమాహారమే ఇప్పుడు మీరు చదువబోయేది.

అన్యాయాన్ని, అక్రమాల్ని, మోసాల్ని దేవుడు చూస్తూ ఊరుకోరన్నది భక్తుల నమ్మకం. అవును, అది నిజం. లోకంలో దేవుని చట్టం మాత్రమే సంపూర్తిగా అమలౌతుందన్నది జరిగిన, జరుగుతున్న విషయాలను పరిశీలనగా చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. ఎక్కడిదాకో అవసరం లేదు గాని మన ఊరు.. మన ప్రాంతం.. మన రాష్ట్రం.. మన దేశం వరకు గమనిస్తే చాలు. దేవుని చట్టం సక్రమంగా అమలు జరుగుతోందని గమనించగలం. మనం వద్దన్నా దైవచిత్తానుసారంగా ఈ లోకం పయనిస్తుంది.

దేవుని చట్టం అమలౌతుంటే ఇన్ని అన్యాయాలు, అక్రమాలు ఎందుకు జరుగుతున్నాయి? దేవుడెందుకు అడ్డుకోలేకున్నాడని చాలామంది సామాన్యంగా అడుగుతుంటారు. దేవుడెప్పుడూ చూస్తూ ఊరుకోరు. లోకంలోనున్న వారందరూ ఆయన పిల్లలే. పిల్లలు, పెద్దల్లో కొందరు తప్పులు చేస్తున్నారు. మరికొందరు హత్యలే చేస్తున్నారు. అయినంత మాత్రాన వారిని చంపేస్తున్నామా? లేదు కదా! హత్య చేసిన పిల్లవాని తల్లిదండ్రులు ఏమాత్రం సంకోచించకుండా తమ బిడ్డ అలాంటివాడు కాదంటున్నారు. విడిచిపెట్టాలంటూ వేడుకొనుట మనం చూస్తున్నాం. తప్పుచేసిన పిల్లవాని తలిదండ్రులకే తమ బిడ్డపై అంతప్రేముంటే, దేవునికి మనపై మరింత ప్రేముండదా? తప్పక ఉంటుంది. అందువల్లే ఆయన మనయెడల 'దీర్ఘశాంతము' చూపుతున్నారని బైబిల్ భరోసా ఇస్తుంది. చెడ్డవారు చనిపోవడం దేవునికిష్టంలేదు. వారు మారాలన్నదే దేవుని కోరిక. ఆయన 'దీర్ఘశాంతము' తప్పుచేసినవారి మార్పుకు ఆయనిచ్చు సమయం. దేవుడు దీర్ఘశాంతుడే గాని 'శాశ్వతశాంతుడు' కాదన్నది గమనార్హం. అందువల్లే మార్పుచెంది సమాజానికి మేలు చేయని దుర్మార్గులెందరో దుర్మార్గంగానే కాల గర్భంలో కలిసిపోయారు. వారి దుర్మార్గమే వారిని పొట్టనబెట్టుకుంది. అది దేవుని చట్టం. దానికి ఎవరూ అతీతులు కారు.. కాలేరు.

దేవుని చట్టం అంతగా అమలౌతున్న ఈ లోకంలో ఏకంగా దేవుని పేరటే మోసాలు చేస్తే చూస్తూ ఎలా ఊరకుంటారు? ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరకునే దేవుడు కారాయన. దేవుని పేరట మోసాలు చేయువారు సమాజానికి కీడుగా ఉండలేరు. కొంతలో కొంతైనా సమాజ శ్రేయస్సుకు పాటు పడతారు. అది వారియెడల దేవుని క్షమకు కారణమౌతుందన్నది పండితులైన భక్తుల భావన.. వివరణ. దుర్మార్గాలు చేస్తూ సమాజానికి పీడగా మారిన వారికి కలిగే శిక్షకు వారు పాత్రులేగాబట్టి ప్రజలు వారికి జరిగిన దాన్ని గురించి అంతగా పట్టించుకోరు. అదే ఆధ్యాత్మిక నాయకులైన వారు దేవుని పేరట చేయు మోసాలకు తగిన శిక్ష అనుభవించునప్పుడు ప్రజల్లో వారిపట్ల ఏహ్య భావం నెలకొంటుంది.

అప్పటి వరకు వారినెంతగానో గౌరవిస్తూ, పూజిస్తున్న వారే వారి అన్యాయ అక్రమాలు వెలుగు చూచినప్పుడు బాధపడతారు. దేవుని పేరట ఇంత మోసమా? అంటు చర్చలు జరుపుకుంటారు. వారే ఇలా అయితే ఇక వారిని నమ్మిన వారి పరిస్థితి లోకంలో ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. మీరు పూజించిన నాయకుడు అంత మోసగాడా? ఆయనకు అన్ని జబ్బులుంటే ఇక మీకేం ఆరోగ్యాన్నిస్తాడు? తదితర ప్రశ్నలతో చుట్టూ ఉన్నవారు ప్రశ్నించుట వల్ల ఆయా ఆధ్యాత్మిక నాయకులను గుడ్డిగా వెంబడించేవారు సమాధానం చెప్పలేకపోవుటా చూస్తున్నాం. సతమతమగుటా చూస్తున్నాం. ఒక్కోసారి ఆయా నాయకుల భక్తులు సిగ్గుతో తలదించుకొనుటా చూస్తున్నాం.

ఆధ్యాత్మిక నాయకులన్న వారు ఎలా ఉండాలన్న దానికి ఒక్కోక్కరు ఒక్కోలా భాష్యం చెబుతారు. ఎవరేం చెప్పినా దేవుని పేరట లోకంలో సేవలు చేస్తున్నవారైనా, పూజింపబడుతున్న వారైనా పొరుగువారిని ప్రేమించాలి. తరతమ బేధాలుండరాదు. ధనాపేక్ష కూడదు. తమకు భక్తుల ద్వారా వచ్చిన ధనకనకవస్తు వాహనాదులేవైనా వాటిని అక్కరగల ఇతరులకు ఇవ్వాలి. తద్వారా అందరిలోనూ అభివృద్ధిని చూడాలి. ఒకరియెడల ఒకరికి సోదరభావం పెంపొందింపజేయాలి. తమకోసం విలాసవంత భవనాలు కట్టించుకొన్న ఆధ్యాత్మిక నాయకులు అవివేకులేనన్నది విమర్శకుల వాదన. వారికా సొమ్ము భక్తులిచ్చింది. అది వారికి భవన సముదాయాలుగా మార్పు చెందితే ఎవరికి లాభం? సాటి వారికి సహాయపడని భక్తి భక్తేనా? తాము నిర్మించుకున్న మహాసౌధాలు కొన్నాళ్లు ఉంటాయేమో గాని తామె న్నాళ్లుంటారో వారికి తెలుసా? ఎవరి కాలమెప్పుడొస్తుందో ఎవరికీ ఎరుకలేదు. అందరికి తెలిసిన ఈ మాట ఆధ్యాత్మిక నాయకులన్న వారికి తెలియదంటామా? తెలుసుకదా. వారి బోధలు అవేకదా. వారు చనిపోయిన తర్వాత ఆ మహాసౌధాల్లో ఎవరుంటారు? అవి మాత్రం శాశ్వతంగా ఉంటాయా? ఉండవు! ఆ మాత్రం దానికి భక్తుల సొమ్ముతో మహాసౌధాల నిర్మాణాలెందుకు? తమ తమ ఆధిక్యత, దర్పాన్ని వెలిబుచ్చుటకా? ఆధ్యాత్మిక నాయకులకు అవి ఉండరాదన్నది విమర్శకుల వాదనే. వారు తమ బ్రతుకుల్లో దేవుని చూపాలి. (4వ పేజీ తరువాయి)

దేవుడు లోకాన్ని పూర్తిగా మనకిచ్చారు. ఏదీ కోరలేదు. మనమే ఆయన ఇల్లు. "మానవ దేహాలే దైవాలయాలు". ఇది బైబిలు చెప్పిన నిజం.

శకపురుషునిగా లోకస్థులచే గుర్తించబడి, గౌరవించబడుతూ మాబోటి అనేకులచే పూజింపబడుతున్న యేసుక్రీస్తు జీవితమే ఆధ్యాత్మిక నాయకులకు మాదిరి కావాలన్నది క్రైస్తవ పండితుల భావన. ఆయన తన కొరకు ఏమీ కోరలేదు. తలవాల్చుకొనుటకు చోటులేదని సాక్ష్యమిచ్చుకున్న ఆధ్యాత్మిక నాయకుడాయన. సేవకు భక్తులచే ఇవ్వబడుతున్న ధనం కూడా తన యొద్ద ఉంచుకోలేదు. తన శిష్యుల్లో ఒకడు ఆ విషయాలు చూచుకొనేవాడు. ధన ప్రేరేపితుడైన ఆ శిష్యుడు ఆ ధనాన్ని దొంగిలించి చెడి'పోయాడు'. యేసును శత్రువులకు అప్పగించాడు. చివరకు ఉరి పెట్టుకొని చచ్చాడు. అవును, దేవుని పేరట సేవ చేయువారు ధనానికి దూరంగా ఉండాలి. ధనాన్ని సేవకు వాడక సొంతానికి వాడుకొన్న వారందరూ తదుపరి కాలంలో తమ కీర్తిని పోగొట్టుకొని, సేవలో చెడ్డపేరు తెచ్చుకొనుట ఖాయం. చివరాఖరుకు రకరకాల కష్టనష్ట రోగాలు భరించుటా తప్పదు. ఇది దేవుని చట్టం. దానికెవరూ అతీతులు కారు. ఒకనాడు ప్రజలచే పూజించబడి.. తర్వాతి దినాల్లో చెడ్డపేరు తెచ్చుకొంటే ఏం లాభం? వారికేం ప్రయోజనం? చివరి దినాల్లో రోగాలు రొష్టులతో బాధపడి మరణిస్తే సమాజానికి ఇచ్చే సందేశమేంటి? ఆధ్యాత్మికులైనా, నాయకులైనా ఈ విషయం ఆలోచించాలి. బ్రతికున్నప్పటి వలే తమ మరణాంతరం కూడా ప్రజలకు తమయెడల అట్టి భావనే ఉండేట్లు చూచుకోవాలి. ప్రతి ఆధ్యాత్మిక నాయకుడు ఈ విషయాన్ని తమ బ్రతుకుల్లో చూపాలి. అలా చూపగలిగితే వారిని పూజించే నాయకులు, భక్తులు, ప్రజలు కూడా ఆ మాదిరినే అనుసరిస్తారు. ఎవరి జీవితమైనా ఇతరులకు మారిదిగా ఉండేట్లు చూచుకోవాలి. అట్టి వారే తమ శరీరాలను దేవునికి ఆలయంగా మలచుకోగలరు. దైవత్వాన్ని తమ బ్రతుకుల్లో చూపగలరు. అది చాలు! సమాజశ్రేయస్సుకు.

దేవుడనని చెప్పుకోవాల్సిన అవసరం లేదు. దేవుడనని భ్రమింపజేయాల్సిన అవసరం అంతకంటే లేదు. అమాయక భక్తులచే లేనిపోని ప్రచారాలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఆధ్యాత్మిక నాయకులకు తగదు. ఏ శరీరధారి తమ ప్రచారాల వల్ల దేవుడు కాలేడు. అందువల్లే ప్రభువైన యేసుక్రీస్తు తాను జీవించిన కాలంలో ఎక్కడా ఎవరితోనూ దేవుడనని చెప్పుకోలేదని బైబిల్లో చదువగలం. తాను చేసే అద్భుతాలను గూర్చి అవి జరిగిన వారితో మీరెక్కడా వాటిని గూర్చి చెప్పకండన్న ఆంక్ష విధించారు. ఆధ్యాత్మిక నాయకులకు ఇంతకన్నా మాదిరి చూపిన వ్యక్తి ఈ లోకంలో వేరొకరు లేరనుట అతిశయోక్తి కాదు.




➤ క్రీ.శ. 1836లో రామకృష్ణ పరమహంస జననం. ఆయన అసలు పేరు గంగాధర్ చటోపాధ్యాయ. **ఫిబ్రవరి 18**

➤ క్రీ.శ. 1473లో భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ కూడా పరిభ్రమిస్తుందని ప్రతిపాదించిన నికొలస్ కోపర్నికస్ రాయల్ ప్రష్యాలో జన్మించారు. **ఫిబ్రవరి 19**

➤ క్రీ.శ. 1987లో మిజోరం భారతదేశపు 23వ రాష్ట్రంగా, అరుణాచల్‌ప్రదేశ్ 24వ రాష్ట్రంగా అవతరించాయి. **ఫిబ్రవరి 20**

➤ క్రీ.శ. 1878లో కనెక్టికట్(అమెరికా) రాష్ట్రంలోని న్యూహావెన్ నగరంలో ప్రపంచంలోనే మొట్టమొదటిగా ఓ టెలిఫోన్ డైరెక్టరీ ప్రచురితమైంది. అందులో పేజీల సంఖ్య 1. ఆ నగరంలో ఫోన్ సదుపాయం కలిగిన 50 మంది పేర్లు మాత్రమే అందులో ఉన్నాయి. **ఫిబ్రవరి 21**

➤ క్రీ.శ. 1944లో మహాత్మగాంధీ జీవితభాగస్వామి కస్తూర్బా గాంధీ మరణించారు. **ఫిబ్రవరి 22**

➤ క్రీ.శ. 1893లో 'డీజిల్ ఇంజిన్'ను రూపొందించిన రుడాల్ఫ్ డీజిల్(జర్మన్) దానికి పేటెంటు హక్కులు పొందాడు. **ఫిబ్రవరి 23**

➤ క్రీ.శ. 1739లో కర్నాల్ యుద్ధంలో మొఘల్ చక్రవర్తి ముహమ్మద్ షాను నాదిర్షా ఓడించాడు. అప్పుడు ఢిల్లీ నగరాన్ని దోచుకొని సర్వనాశనం చేసిన నాదిర్షా పోతూపోతూ నెమలిసింహాసనాన్నీ, కోహినూర్ వజ్రాన్నీ వెంట తీసుకువెళ్లాడు. **ఫిబ్రవరి 24**

➤ క్రీ.శ. 1836లో రివాల్వర్‌ను కనిపెట్టిన శామ్యూల్‌కోల్ట్ దానికి పేటెంటు హక్కులు పొందాడు. **ఫిబ్రవరి 25**

➤ క్రీ.శ. 320లో గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించిన మొదటి చంద్రగుప్తుడు తన తండ్రి ఘటోత్కచుడి అనంతరం సింహాసనాన్ని అలంకరించాడు. ఈయన పరిపాలనా కాలాన్నే 'స్వర్ణయుగం'గా భావిస్తారు. **ఫిబ్రవరి 26**

➤ క్రీ.శ. 1951లో అమెరికన్ రాజ్యాంగంలో ఇరవైరెండో సవరణకు ఆమోదం లభించింది. దానిప్రకారం ఏ అభ్యర్థీ రెండుసార్లకు మించి అధ్యక్షపదవి చేపట్టకూడదు. **ఫిబ్రవరి 27**

➤ క్రీ.శ. 1918లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ప్రతిష్ఠాత్మక రాయల్‌సొసైటీలో సభ్యుడయ్యారు. **ఫిబ్రవరి 28**

# సంపూర్ణ విధేయత



బిషప్.ఎం.ఎ.పాల్

ఆత్మీయ జీవితంలో "విధేయత" అనేమాట చాలా ప్రాముఖ్యమైనదైయున్నది. విధేయతయే సమస్త ఆశీర్వాదములకూ మూలము. విధేయత సమస్త ఆశీర్వాదములకూ ఏ విధంగా మూలమో సమస్త కీడులకు అవిధేయత మూలము. ద్వితీ 28:1-13 వచనాలలో దేవుని వాక్యమునకు విధేయత కలిగియుండుట యందుగల ఆశీర్వాదములు తెలియజేయబడినట్లే దేవుని వాక్యమునకు అవిధేయత చూపెట్టువారికి ఎటువంటి శాపములు కలవో అదే అధ్యాయంలో 14 నుండి 68 వచనాలలో తెలియజేయబడింది. ఒకని అవిధేయత వలన మానవులందరూ శాపగ్రస్తులైతే మరియొకని విధేయత వలన మానవులందరి శాపవిమోచనకు మార్గము తెరువబడింది. "కాబట్టి తీర్పు ఒక్క అపరాధము వలన వచ్చినదై మనుష్యులందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్యకార్యము వలన కృపాదానము మనుష్యులందరికి జీవప్రవదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను (రోమా 5:19)

ఎవరైతే దేవుని వాక్యమునకు సంపూర్ణ విధేయత కలిగి యుంటారో ఆ వ్యక్తి ద్వారా సర్వశక్తిమంతుడైన దేవుని యొక్క ప్రణాళిక సంకల్పములను దేవుడు నెరవేర్చుతాడు.

ఒకని విధేయత ద్వారా అనేకులకు దీవెన ఆశీర్వాదము కలుగుతుందని తెలియజెప్పేందుకు గాను అబ్రాహాము మోరియా పర్వతము మీద పరీక్షించబడ్డాడు. "నీకు ఒక్కడైయున్న నీ కుమారుని అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని మోరియా దేశమునకు వెళ్ళి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదానిమీద దహనబలిగా అతని నర్పించుమని చెప్పెను (ఆది.కాం.22-2). ఇది అబ్రాహాము యొక్క విధేయతకు పరీక్ష అబ్రాహాము దేవుని మాటకు విధేయుడై తన ఏకైక కుమారుని బలి అర్పించు చివరిక్షణంలో "అప్పుడాయన - ఆ చిన్నవాని మీద చెయ్యి వేయకుము. నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుదీయలేదు గనుక నీవు దేవునికి భయపడువానివని ఇందువలన నాకు కనబడుచున్నదనెను" (ఆది. 22:12).

ఇశ్రాయేలు ప్రజలు సౌలును తమకు రాజుగా ఉండుటకు ఎన్నుకొనగా ప్రవక్తయైన సమూయేలు ద్వారా దేవుడు ఇశ్రాయేలు దేశముమీద రాజుగా అభిషేకించాడు. "ఒకానొక దినమున సమూయేలు సౌలును పిలిచి యెహోవా ఇశ్రాయేలీయులకు తన జనులమీద నిన్ను రాజుగా అభిషేకించుటకై నన్ను పంపెను. యెహోవా మాట వినుము" (1సమూయేలు 15:1). కనుక అసంపూర్ణమైన విధేయత దేవుని చిత్తాన్ని నెరవేర్చలేదు. దేవుని సంతోష పరచజాలదు.

"అందుకు సమూయేలు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను, బలులను ఆర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటే ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటే మాటవినుట శ్రేష్టము" (1సమూయేలు 15:22). దేవునికి విధేయత చూపినంత కాలము దేవుడు నీకు అనుగ్రహిచినవి నీతోనే ఉంటాయి. కానీ అవిధేయత చూపుట వలన ఆ అనుగ్రహాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని మరువరాదని సౌలు జీవితం తెలియజేస్తుంది.

దావీదు జీవితం చూచినట్లయితే దావీదు రాజుగా ఉండుటకు మనుష్యుల ద్వారా ఎన్నుకొనబడలేదు. గాని, దేవుడే సమూయేలు ప్రవక్త ద్వారా అభిషేకించి రాజుగా నియమించాడు. దావీదు దేవుని ఆజ్ఞలను నెరవేర్చుట కొరకైన తన ప్రగాఢ వాంఛను ఇలా తెలియపరుస్తాడు. "బలులనైనను, నైవేద్యములనైనను, నీవు కోరుటలేదు. నీవు నాకు చెవులు నిర్మించియున్నావు. దహన బలులనైనను, పాపపరిహారార్థ బలులనైనను నీవు తెమ్మనలేదు. అపుడు - పుస్తకపుచుట్టలోనన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము నేను వచ్చియున్నాను. నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము. నీ ధర్మశాస్త్రము నా అంతర్యములో నున్నది" (కీర్తన 40:6-8). ఈ లేఖన భాగం ద్వారా దేవుని యొక్క వాక్యమునకు తాను ఎంత విధేయతను కనపరచుచున్నాడో గమనించగలము.

ఆఖరులకు భయంకరమైన శ్రమలను తానసుభవించినప్పుడు కూడా తన అంతరంగమందు నిలిచియున్న దేవుని మాటలను పెడచెవినిపెట్టక వాటి చొప్పుననే చేసి విధేయత కనుపరిచాడు. అలాంటి విధేయత చూచువారంటే దేవునికి ఇష్టులు కనుకనే నలుబది సుదీర్ఘ సంవత్సరములలో ఇశ్రాయేలు దేశమందు యుద్ధములే లేవు.

ఫిలిప్పీయులకు రాసిన పత్రిక 2వ అధ్యాయం 5వ వచనము నుండి 11వ వచనాలలో అపోస్తలుడైన పౌలు క్రీస్తు పట్ల తన విధేయతను తెలియపరచడమే కాక యేసు నరావతారిగా ఈ లోకములోనికి ఏతెంచి తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు ఎంత విధేయత చూపాడో తెలియజేసాడు. జననము మొదలుకొని మరణ పర్యంతము తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుట మాత్రమే ప్రభువైన యేసుక్రీస్తు జీవితములో కనుగొనగలము. "కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునపుడు చెప్పుచున్నాడు. బలియు అర్పణయు నీవు కోరలేదు గాని నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణహోమములును, పాపపరిహారార్థ బలులను నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను - గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాన"ని చెప్పుచున్నాడు. ఇవన్నీ ధర్మశాస్త్రము చొప్పున అర్పింపబడు చున్నది. ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటిదానిని కొట్టివేయుచున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్క సారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి యున్నాము (హెబ్రి 10:5-10). ఆదాము అవిధేయత ద్వారా వచ్చిన శాపమును ఆశీర్వాదములుగా మార్చుటకుగాను తండ్రియైన దేవుని చిత్తానికి సంపూర్ణ విధేయతను చూపించుట యేసుక్రీస్తు యొక్క జీవన విధానంలోనే గమనించగలము. "అందుచేత పరలోకమందున్న వారిలోగాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ 2:9-11).

యేసుక్రీస్తును స్వంతరక్షకునిగా అంగీకరించిన నాటినుండి ఆత్మీయ ప్రయాణం మొదలౌతుంది. ఆ ప్రయాణం అర్థవంతముగా కొనసాగటానికి ఆయన చిత్తమునకు సంపూర్ణంగా అప్పగించుకొనే విధేయత కావాలి. ఆ విధేయత ఆత్మీయ ప్రయానపు ఆఖరి నిమిషం వరకు కొనసాగాలి. ఈ సంపూర్ణ విధేయత మానవ జీవితంలో పరలోకపు ఆశీర్వాదములు కుమ్మరిస్తుంది. ఇటువంటి విధేయతతో కూడిన ఆశీర్వాదములు పొందుకున్న వారిముందు పాతాళలోకపు ద్వారములు నిలువనేరవు. ఇటువంటి ఆశీర్వాదములు నీవు కలిగియుండుట దేవుని చిత్తము. కానీ దీనికొరకు ఆయన చిత్తముకొరకైన విధేయత ఎల్లప్పుడూ నీవు కలిగియుండాలి.

Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016



## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్

రి.నెం.: 297/2016

**మా**కున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. **యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..**

**మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే...**

**- బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,** తెలుగు రాష్ట్రాలు.

**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం **-బ్రదర్ వైకెయార్ (బైబ్లిసిస్ట్).**

## బుద్ధిజ్ఞానం లేని దౌర్భాగ్యపు బోధకులే..నాశన పాత్రులు!

**వీ**రిని వీరి కుటుంబస్థులను ఎవరైనా 'ఎంతో' గౌరవించి మాట్లాడాలి. అధిక మర్యాదా ఇవ్వాలి. అదే వీరైతే సాక్ష్యాత్తూ యేసుక్రీస్తును గురించే వాడు, వీడు అని ఏకవచన ప్రయోగంతో బహు చులకనగా మాట్లాడతారు. బోధనూ అలాగే చేస్తారు. అదెలాగంటే.. ప్రభువు చెప్పాడు, చూసాడు, చేసాడు, వచ్చాడు, వెళ్లాడు. తమని సమాజంలో ఓ ఉన్నతస్థానంలో నిలబెట్టి పోషిస్తున్న యేసుక్రీస్తుని గూర్చి ఇలాగేనా బోధకులు మాట్లాడేది.. బోధించేది? ఇది చాలా బాధాకరం. అట్టివారు తమని, తమవారిని ఎవరైనా అలా పిలిచినా, వారిని గురించి వాడు, వీడు అని సంబోధించినా వీరు సహించగలరా? జవాబు చెప్పాలి! చచ్చిపోయి తిరిగి లేస్తారో, లేవరో తెలియని తమకన్నా, తమ కుటుంబస్థుల కన్నా యేసే తక్కువ వారా? అట్టి వారికి బుద్ధి, జ్ఞానం కొంచెమైనా ఉందంటారా? ఏ మాత్రం ఇంగిత జ్ఞానం ఉన్న వారైనా ప్రభువైన యేసుక్రీస్తుని గురించి అలా వాడు, వీడు అని మాట్లాడుతూ బోధించలేరు. నాడు ప్రభువును సిలువ కప్పగించిన వారు ఆయన గూర్చి అలా అమర్యాదగా వాడు, వీడు అని మాట్లాడారని సువార్తలో చదువగలం. వారు నాశనపాత్రులు. వీరూ అట్టి కోవకే చెందినవారై తుదకు నశించి పోవుట ఖాయం. అలాంటి వారెందర్నో ఇప్పటికే చూచాం! మరెందర్ని చూడబోతున్నామో?! అట్టివారు ఇకపైనైనా మారాలి. దేవుని గౌరవిస్తూ బోధించాలి. దేవుని కృపకు పాత్రులవాలి. తద్వారా బలమైన సేవ చెయ్యాలి. ఈ మధ్య కొందరు యేసుని గూర్చి 'వారు' అని గౌరవిస్తూ బోధించుట వింటుంటే మనస్సు ఉప్పొంగిపోతుంది. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము'.

# హృదయములో నుండి విసర్జించవలసిన ఏడు కార్యములు

**'హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?'** - యిర్మీయా 17:9

హృదయము అన్నిటి కంటె మోసకరమైనది, ఘోరమైన వ్యాధి కలది. కాబట్టి హృదయమును భద్రముగా కాపాడుకోవాలి. నీ హృదయము దేవుని వాక్యముతో నింపుకోవాలి. నీకు అవసరమైనవే నీ హృదయములో ఉంచుకొని అనవసరమైనవి, నీకు కీడు కలిగించి నీ ఆత్మీయ జీవితము పాడుచేసేవన్నీ నీ హృదయములో నుండి తొలగించుకోవాలి. నీ హృదయము నాకిమ్ము అని దేవుడు అడుగుతున్నాడు. నీ హృదయము దేవునికిస్తే పరిశుద్ధముగా ఉంటుంది. దేవునికి కాకుండా ఇంకెవరికైనా నీ హృదయమిస్తే అది నీ పతనమునకు దారి తీస్తుంది. హృదయములను పరిశోధించువాడును, అంతరింద్రియములను పరీక్షించువాడైన దేవుడు మన ప్రవర్తనను బట్టి మన క్రియల చొప్పున మనకు ప్రతిఫలమిస్తాడు గనుక నీ హృదయము పరిశుద్ధముగా కాపాడుకోవాలి.

**'నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.'**

- సామెతలు 4:23

యేసు ప్రభువు శిష్యులతో నీ హృదయములోనుండి బయలు వెళ్లే విషయములే నిన్ను అపవిత్ర పరుస్తాయని బోధించాడు.

**'లోపలినుండి, అనగా మనుష్యుల హృదయములోనుండి దురాలోచనలును జారత్వములును దొంగతనములును నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి, మనుష్యుని అపవిత్రపరచునని ఆయన చెప్పెను.'** - మార్కు 7:21-23

హృదయము పాపముతో నింపబడితే చెడు విషయములు నీలోనుండి బయలుదేరి నిన్ను అపవిత్ర పరుస్తాయి. దేవుని వాక్యముతో నీ హృదయం నింపబడితే నీలోనుండి జీవధారలు బయలుదేరి అనేకులను ఆదరిస్తాయి. నీలో నున్న పాపమును తొలగించి నిన్ను పరిశుద్ధునిగా చేయడానికే పరిశుద్ధుడైన ప్రభువు సిలువలో పాపముగా వ్రేలాడాడు.

**'ప్రాకారము లేక పాడైన పురము ఎంతో తన మనస్సును అణచుకొనలేనివాడును అంతే.'**

- సామెత 25:28

**'పరాక్రమశాలికంటె దీర్ఘశాంతముగలవాడు శ్రేష్ఠుడు. పట్టణము పట్టుకొనువాని కంటె తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్ఠుడు.'**

- సామెత 16:32

నీ హృదయములో ఉద్భవించే ప్రతి కోరికను నెరవేర్చుకోవాలని ఆశిస్తే ప్రాకారము లేని పట్టణము వలె అయిపోతావు. నీ మనస్సును అదుపులో ఉంచుకొని స్వాధీనపరచుకోవాలి. కొందరు, చేసిన తప్పులే మాటి మాటికి చేస్తూ హృదయమును కఠినపరచుకుంటారు. వారి మనస్సాక్షి వాత వేయబడుతుంది. ఎంత పాపము చేసినా వారికి చలనముండదు. విశ్వాసి హృదయమును కఠినపరచుకోకుండా నిత్యము దైవభయము కలిగి ప్రవర్తించాలి. దేవునికి అయిష్టమైన కార్యములను హృదయములోనుండి విసర్జించాలి. దేవుని వాక్యము చదువుతున్న కొలది నీకు ఏవి కావాలో నీలోనుండి ఏవి పోవాలో గ్రహిస్తావు. ఏవి సత్యమైనవో ఏవి పవిత్రమైనవో ఏవి న్యాయమైనవో వాటి మీదే ధ్యానముంచుతావు.

**'యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును. అతడు చేయునదంతయు సఫలమగును.'** - కీర్తనలు 1:2,3

**హృదయములో నుండి విసర్జించవలసిన ఏడు కార్యములు**

1. **'శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించాలి.'**

- కొలస్సీ 2:11



డా. జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

**'ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపింపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి.'**

- గలతీ 5:16-21

శరీరమునకు ఆత్మకు మధ్య ఎప్పుడూ పోరాటముంటుంది. ఆత్మ శరీరమునకు శరీరము ఆత్మకు విరోధముగా ఉన్నవి గనుక నీవు దేవుని రాజ్యము స్వతంత్రించుకోవాలంటే శరీరకార్యములు జయించాలి. ఉపవాసము, దేవుని వాక్యధ్యానము ప్రార్థన దేవుని బిడ్డల సహవాసములో గడిపినప్పుడు పరిశుద్ధాత్మశక్తితో నింపబడి శరీరకార్యములు జయిస్తావు. తనను అడుగువారికి నిశ్చయముగా పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తానని దేవుడు వాగ్దానము చేశాడు. పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు శరీరకార్యములను జయించి ఆత్మ కార్యములు జరిగించడానికి దేవుడు కృపనిస్తాడు. నిన్ను భ్రష్టత్వములో నుండి విడిపించడానికే ప్రభువు సిలువలో బలియైనాడు. ఎవడైనను క్రీస్తు యేసు నందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి సమస్తము విడచి నవీన స్వభావము ధరించుకోవాలి.

**'ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించి....'** - 1పేతురు 2:11

లోకములో నీవు దేనిని ప్రేమించినా అది గతించిపోతుంది. శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము గతిస్తాయి గాని దేవుని చిత్తము నెరవేర్చువారు నిరంతరము నిలుస్తారు. కాబట్టి పాపమును వ్యతిరేకిస్తూ శరీరకార్యములు విసర్జించి ఆత్మనియమము ననుసరించి పరిశుద్ధమార్గములో నడుస్తు నిత్యజీవము పొందుటకు ప్రయాసపడాలి.

'క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.'

2. **'కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి.'** - కొలస్సీ 3:8

హృదయములోనుండి పైన చెప్పబడిన కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ మీనోట బూతులు అను వాటన్నింటిని విసర్జించాలి. దేవుని బిడ్డలకు కోపము తగదు. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు. కొన్ని మంచి కార్యముల కొరకు కొద్దిగా రోషము కలిగి యుండాలి గాని ఎప్పుడూ కోపగిస్తుంటే అది నీ ఆత్మీయ జీవితమును చెరిపివేస్తుంది.

**'కోపము మానుము ఆగ్రహము విడిచిపెట్టుము వ్యసనపడకుము అది కీడుకే కారణము.'**

- కీర్తనలు 37:8

కొంత మంది ఇంటివారిపై కోపముతో ఉంటారు. అది నీకు దీవెనకరము కాదు.

**'కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు.'** - ఎఫెసీ 4:26

కొందరు బూతులు మాట్లాడుతారు. అటువంటి వారు ఏలాగు దేవుని పరిశుద్ధాత్మతో నింపబడతారు? దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకూడదు. క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు మీరు కలిగియుండాలి. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. నిన్నెవరైనా గాయపరిస్తే నీవు మౌనముగా ప్రార్థించాలి. సమస్తము న్యాయముగా తీర్పు తీర్చే దేవునికి నిన్ను నీవు అప్పగించుకోవాలి.

'సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.'

- ఎఫెసీ 4:31,32

3. **'అవమానకరమైన రహస్య కార్యములను విసర్జించాలి.'**

- 2 కొరింథీ. 4:2

కొందరు బాహ్యముగా భక్తులవలె కనబడతారు గాని వారి అంతరంగములో అవమానకరమైన రహస్య కార్యములుంటాయి. వాటిని నీవు మనుష్యులకు కనబడకుండా మరుగు చేయవచ్చు గాని అగ్నిజ్వాలల వంటి నేత్రములు గలవానికి మరుగైనది ఏదీ ఉండదు. కావున నీలో అవమానకరమైన రహస్య కార్యములుంటే తొలగించుకోవాలి. విశ్వాసి జీవితము తెరచిన పుస్తకమువలె ఎవరైనా చదవడానికి వీలుగా ఉండాలి. అపో.పౌలు భక్తుడు కొరింథీ సంఘమునకు వ్రాస్తూ **'మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరేకారా?'** (2 కొరింథీ.3:2) అని అంటాడు. భక్తుల జీవితము స్ఫటికము వలె నిర్మలముగా ఉండాలి.

4. **'అపవిత్రములైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించాలి.'** - 1 తిమోతి 4:7

పౌలు భక్తుడు తన ఆత్మీయ కుమారుడైన తిమోతికి ఉపదేశిస్తూ అపవిత్రములైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించి దేవభక్తి విషయములో నీకు నీవే సాధకము చేసికోవాలని హెచ్చరిస్తున్నాడు. చాలా మంది ముచ్చట్లతో సమయమును వ్యర్థపరుస్తుంటారు. అలాంటి వారు బాగుపడరు. నీవు దేవునితో ముచ్చటించాలి. హనోకు, నోవహువంటి భక్తులు దేవునితో నడుస్తూ దేవునితో మాట్లాడేవారు. మనుష్యులతో ఎంత మాట్లాడినను ఫలమేమి ఉండదు. విస్తరమైన మాటలలో దోషముండక మానదు. కావున అపవిత్రమైన ముసలమ్మ ముచ్చట్లు విసర్జించి నీ సమయమును ప్రార్థనలో, వాక్య ధ్యానములో గడుపుతు దైవభక్తి విషయములో నిన్ను నీవే సాధకము చేసుకోవాలి.

5. **'నేర్పులేని మూఢుల వితర్కములు జగడములను పుట్టించునని యెరిగి అట్టివాటిని విసర్జించుము.'** - 2 తిమోతి 2:23

నేర్పులేని మూఢుల వాదనలు జగడములు సృష్టిస్తాయి గనుక విశ్వాసి ప్రతి విధమైన జగడమునకు దూరముగా ఉండాలి. కలహమునకు దూరముగా నుండుట నరులకు ఘనత. జగడగొండులు లేని కార్యములు సృష్టించి అసమాధానమునకు కారణమవుతారు. అట్టివాటిని నీవు విసర్జించాలి. వివాదములు అధికము కాకమునుపే నీవు విడిచిపెట్టాలి. తనకు పట్టని జగడమును బట్టి రేగువాడు దాటిపోవుచున్న కుక్క చెవులు పట్టుకున్న వాడితో సమానము. పని పాటు లేక దారినపోయే కుక్క చెవులు పట్టుకుంటే అది తప్పకుండ నిన్ను కరుస్తుంది. సాతానుడు ఈ దినములలో సంఘములలో, కుటుంబములలో కలహాలు, విభేదములు సృష్టిస్తున్నాడు. నీవు యేసుక్రీస్తును నీ హృదయములో కలిగియుంటే మూఢుల వితర్కములకు జగడములకు దూరముగా ఉంటావు.

6. **'మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించాలి.'**

- తీతుకు 2:12

భక్తిహీనతను, దురాశలను విసర్జించాలి. దురాశ దు:ఖమునకు చేటు. దేవుడు నీకనుగ్రహించిన వాటితో తృప్తి కలిగి జీవించాలి. సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమైయుంది. సంతృప్తి లేకే అనేకులు తమ ఆశలకు హద్దులేకుండా దురాశపడుతు అనేక నష్టములలోను, శోధనలలోను పడిపోతారు.

**'దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును'**

- యాకోబు 1:15

మానవునిలో భక్తిహీనత ప్రవేశించినప్పుడే దురాశ గర్భము ధరిస్తుంది. పరుల సొమ్ము మీద మనకు అధికారము లేదు. మనము మనకు కలిగిన దానితో తృప్తిగా నెమ్మదిగా జీవించాలి. దురాశ మీలో ఉంటే దానిని విసర్జించాలి.

ఒక సహోదరుడు నాతో - అమ్మా, మేము 2 సంవత్సరముల నుండి యు.పి.ఎఫ్.కు వస్తున్నాము. మేమెంతగానో దీవింపబడ్డాము. 5 సంవత్సరాల నా కుమారుడు ఒకరోజు తన తల్లితో రోడ్డుపై నడుస్తున్నప్పుడు వారి కంటే ముందు నడుస్తున్న ఒక వృద్ధుని జేబులోనుండి 500 రూపాయల నోట్ల కట్ట పడిపోయింది. నా కుమారుడు అది గమనించి వెంటనే తన తల్లితో కూడ చెప్పకుండా పరుగెత్తుకొనిపోయి ఆ డబ్బుని ఆ వృద్ధునికందించాడు. తల్లి ఆశ్చర్యపోయి, నీవు ఇది ఎక్కడ నేర్చుకున్నావని ప్రశ్నిస్తే యు.పి.ఎఫ్. సండే స్కూలులో నేర్చుకున్నాను; మనది కానిది ఏది కూడ ముట్టకూడదని నేర్పించారు అని చెప్పగానే తలిదండ్రులుగా మేమెంతో సంతోషించాము అని చెప్పాడు. నా తలిదండ్రులైన పాస్టర్ ఎ.ఎస్.మాథ్యూ గారు రేచల్ మాథ్యూగారు కూడా చిన్నప్పటి నుండి మాకిదే నేర్పించారు. దేవునికి స్తోత్రము! హల్లెలూయా!

7. **'మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించుకొందము.'** - రోమా 13:12


పాపము చేసేవారు చీకటిని ఇష్టపడతారు, వెలుగును ద్వేషిస్తారు. మనము అంధకార క్రియలను విసర్జించి తేజస్సంబంధమైన యుద్ధోపకరణము ధరించుకోవాలి.

**'అల్లరితోకూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామవిలాసములైనను పోకిరిచేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము. మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి.'**

- రోమా 13:13,14


యేసు ప్రభువు లోకమునకు వెలుగుగా వచ్చాడు గాని వెలుగుమయమైన ప్రభువును ద్వేషించారు, తిరస్కరించారు. వెలుగైన యేసుక్రీస్తు నీ హృదయములో ఉంటే పాపమును చీకటి క్రియలను ఖండించి వెలుగు సంబంధిగా నడుచుకోవాలి. ప్రార్థన, వాక్యము, ఉపవాసము, సిలువ ధ్యానము వంటి తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించి యథార్థ ప్రవర్తన కలిగి సత్యము ననుసరిస్తూ చీకటి క్రియలను జయించాలి.

ప్రార్థన : ప్రభువా, పసరు, గొంగలి, చీడపురుగులు తినివేసిన పంటను మాకు మరల అనుగ్రహిస్తానని వాగ్దానం చేశావు. పాపమును విడిచి పరిశుద్ధమైన వెలుగు మార్గములో నడుచుటకు సహాయము చేయి. పాపము నాశనమే తెస్తుంది కనుక సమస్తమైన అంధకార క్రియలను విడిచిపెట్టి వెలుగు సంబంధిగా నడుచుకుంటూ నీ ఆశీర్వాదములు పొందే కృప అనుగ్రహించుమని యేసు నామములో ప్రార్థిస్తున్నాను. ఆమెన్.




# ఆహారమే ప్రధానం

మాత్రలు వేసుకోవడం కంటే మనం తీసుకునే పలు రకాల ఆహార పదార్థాల ద్వారా విటమిన్లు పొందడం ఆరోగ్యానికి అన్ని రకాలుగా మంచిది. ప్రకృతి సిద్ధంగా లభించే విటమిన్లలోని రసాయనాల మిశ్రమంతోనే మాత్రలను రూపొందిస్తారు. అయితే సహజంగా అందే విటమిన్లు పనిచేసినంత సమర్థంగా మాత్రల్లోని కృత్రిమ విటమిన్లు పనిచేయకపోవచ్చు. అయితే ఫోలేట్‌ను మాత్రం మినహాయించవచ్చు. మహిళల్లో గర్భాశయ నాళాలు పూడుకుపోకుండా చూసుకునే ఫోలిక్ మాత్రలు ఆహారం ద్వారా అందే ఫోలేట్లకన్నా బాగా పనిచేస్తాయి. అయితే ఆహార పదార్థాల్లో లభించే ఇతర పోషకాలనే శరీరం సులభంగా వినియోగించుకుంటుంది. ఆహారం ద్వారా అందే ఫైటో కెమికల్స్ (మొక్కల సంబంధిత రసాయనాలు)తో కేన్సర్, గుండె జబ్బులు వంటివి రావని ఓ అధ్యయనంలో వెల్లడైంది. విటమిన్ మాత్రలు ఎంత మాత్రం పౌష్టికాహారానికి ప్రత్యామ్నాయం కాదని నిపుణులు తేల్చారు.




# ఆరాధన ఆదివారమేనా...?!

❑ నామకార్థపు ఆరాధనలు
❑ పారంపర్య ఆచార వ్యవహార సంబంధ ఆరాధనలు
❑ రోజులు,నెలలు, సంవత్సరాల పేరున ఆరాధనలు
❑ పండుగలు, పబ్బాలు అంటూ జరిపే ఆరాధనలు
ఇకపైనైనా వీడండి

క్రైస్తవుల్లో ఆరాధన విషయంలో అనేక నమ్మకాలున్నాయి. ఒకరోజని ఒకరు, మరోరోజని మరొకరు. కాదు, ఇంకో రోజని కొందరు. ఇలా తర్జనభర్జనలెన్నో జరుగుతున్నాయి. ఆమాత్రం ఈ మాత్రం బైబిల్ పరిజ్ఞానంకలవారు ఈ విషయంలో గలిబిలికి లోనుకాకపోవచ్చు గాని విశ్వాసులు మాత్రం గలిబిలికి లోనౌతున్నారనుట నిర్వివాదం. తమ పేర్లకు ముందు రకరకాల బిరుదులతో ప్రసంగాలు చేస్తున్న ఘనులన్పించుకుంటున్న బోధకులెందరో తమ బోధలవల్ల ఈ విషయంలో మరింత గలిబిలి పరుస్తున్నారు. ఏదో ఓ రోజని నిర్ణయించుకొని, అందు ఓ నాలుగు గంటలు ఆరాధన అంటూ వెళ్లి అందు దేవుని వాక్యానికి అతి తక్కువ సమయం కేటాయిస్తున్న వారెందరో ఉన్నారు. ఇంతకు దేవున్ని ఏదో ఒక రోజు కొంత సమయం ఆరాధించుటకు వెళ్ళుట మంచిదా? లేక ప్రతిదినం అవకాశం దొరికినప్పుడల్లా వాక్యాన్ని ఎరుగుతూ.. అందుకు అనుకూలంగా జీవిస్తూ.. తమని ఎరిగినవారందర్ని ప్రభువు యొద్దకు నడిపించుటకు శక్తిలోపం లేకుండా ప్రయత్నించుట మంచిదా? ఇదే గదా మంచిది. దేవుడు మననుండి ఆశించే ఆరాధనంటే ఇదే గదా! ఇట్టి ఆరాధన క్రైస్తవులైనవారందరూ మరణ పర్యంతము చేయబద్ధులైయున్నారు. –బ్రదర్ వైకెయార్ (బైబ్లిసిస్ట్)

# ప్రపంచవ్యాప్తంగా డి-విటమిన్ లోపం!

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు వంద కోట్ల మంది డి విటమిన్ లోపంతో బాధపడుతున్నట్లు అంచనా. ఎముకల పటిష్టానికి, మెదడు ఎదుగుదలకు, నాడీ వ్యవస్థను మెరుగుపరచడానికి డి విటమిన్ దోహదపడుతుంది. డి విటమిన్ దివ్య ఔషధం వంటిది. సాధారణ ఇన్‌ఫెక్షన్ల దగ్గర నుంచి గుండె జబ్బులు, కేన్సర్లను కూడా అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరానికి నిత్యం 700 నుంచి 2500 మిల్లీ గ్రాముల వరకు కాల్షియం అవసరం కాగా.. 600 నుంచి 4000 ఐయూ (ఇంటర్‌నేషనల్ యూనిట్స్) వరకు డి విటమిన్ అవసరం. వయసు, లింగ భేదాన్ని బట్టి ఈ మోతాదులను నిర్ణయిస్తారు. అయితే జీవన శైలిలో మార్పులు డి విటమిన్ లోపానికి ప్రధాన కారణమవుతోంది. ఈ విటమిన్ ఎక్కువగా సూర్యకాంతి నుంచి అందుతుంది. గుడ్లు, మేక పాలు, ఆకుకూరల్లో కొద్ది మోతాదులో లభిస్తుంది. కానీ ప్రస్తుతం నగరాల్లోని ప్రజలకు ఎండ తగలడం లేదు. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. నీరసంగా ఉండటం, కండరాల నొప్పులు, తరచూ అనారోగ్యం బారిన పడటం, కోలుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే డి విటమిన్ లోపమే కారణం కావచ్చు. రక్త పరీక్ష ద్వారా విటమిన్ స్థాయిని నిర్ధారించుకుని లోపాన్ని పూడ్చుకోవడానికి వైద్యులు సూచించే సప్లిమెంట్లు తీసుకోవాలి. అలాగే కనీసం వారానికి మూడు సార్లు 15 నిమిషాల పాటు ఎండలో తిరగాలని వైద్యులు సూచిస్తున్నారు.

# బోధకుల భాష హాస్యాస్పదం !

**❑ అనుకరణలతో భాష ఖూనీ!! ❑ మాట్లాడేది తెలుగు వారేనా?**
**❑ తెలుగులో వారు పలికే పదాల ఉచ్ఛారణ అలాగే ఉంటుందా?**

ఇలా అనేక తెలుగు పదాలను వీరిష్టమొచ్చినట్లు ఖూనీ చేసేస్తుండుట వింటున్నాం... చూస్తున్నాం. వీరేమైనా ఇంగ్లీషు వారా అంటే కాదు.. తెలుగు వారే. ఇటువంటి భాష క్రైస్తవంలోకి ఎలా వచ్చిందంటే... మునుపటి తరం వారేననుట సత్యదూరం కాదు.విదేశీయులు తెలుగు నేర్చుకొని మాట్లాడుట చూచి, వారి డబ్బులతో సేవలు మొదలుపెట్టిన ముందు తరం వారే ఇందుకు కారణం. వారిని అనుకరించేవారిగా తరువాతి తరంవారు నిలిచారు. అలా అలా ఇట్టి దౌర్భాగ్యం క్రైస్తవంలోకి చొచ్చుకొచ్చింది. దాన్ని ఖండించాల్సిన అవసరత కనీసం ఇప్పటి తరం వారిపై ఉంది. క్రైస్తవేతరులెందరో మీ బోధకులు అలా మాట్లాడతారెందుకు? అని ప్రశ్నిస్తూ ఎగతాళి చేస్తుంటారన్నది రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వినగలుగుతున్నాం... చూడగలుగుతున్నాం. ఇకపై అట్టి బోధకుల ఫోటోలతో బాటు వారి బోధలను ప్రచురించ సంకల్పించాం. పాఠకులూ... మీ దృష్టిలో ఉన్న అట్టి వారిని గురించి తెలపండి. క్రైస్తవనాడు ద్వారా దేవుని సేవలో మీరు పాలివారవండి.

## మచ్చుకు కొన్ని...!

| తెలుగు పదాలు | బోధకుల భాషలో తెగులు..కాదు కాదు తెలుగు |
|---|---|
| 1. తండ్రీ | త్తండ్డ్రీ |
| 2. కుమారుడు | క్కుమ్మార్రుడ్డు |
| 3. అనేకుల | అన్నేక్కుల |
| 4. చూచేది/చూసేది | చ్ఛూస్సేది / చ్ఛూచ్చేది |
| 5. కుటుంబము | క్కుట్టుంబము |
| 6. అంటూ ఉంటారు | అన్ట్టూ ఉన్టుంట్టారు |
| 7. సమయాన్ని బట్టి | స్సమయ్యాన్ని బ్బట్టి |
| 8. ఆశీర్వాదాలు | ఆశ్శీర్వాద్దాలు |

ఇవేగాక ఇంకా అనేక తెలుగు పదాల్ని చిత్రవిచిత్రంగా పలికే వారిని నిలబెట్టి ప్రశ్నించండి...
దేవుని తీర్పులోనికి తీసుకురండి!

# పాఠకులకో సదవకాశం.. మీరే రచయితలు!

దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే బైబిలుపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.